ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు	మ్పై
సంవత్సరం చందా	13	00
అర్ధ సంవత్సరం చందా	6	50
విడి ప్రతి		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	12	00
అర్ధ సంవత్సరం చందా	6	00
విడి ప్రతి	1	00

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 • సంచిక 139

ఆంధ్ర పత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

	రు	మ్పై
సంవత్సరం చందా	28	00
అర్ధ సంవత్సరం చందా	14	00
మూడు మాసముల చందా	7	00
నెల చందా (పోస్టుద్వారా)	2	50
విడిప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

మంగళవారం 20 8-1963 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

దేశదుస్థితి: నెహ్రూ ప్రభుత్వ జాతీయ అంతర్జాతీయ విధానాల పర్యవసానం

లోక్‌సభలో కృపలానీ విమర్శ: అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 :

శ్రీ నెహ్రూ నాయకత్వంలో పని చేస్తున్న కేంద్ర మంత్రిమండలి దేశంలో అనుసరిస్తున్న విధానాలే గాక, అంతర్జాతీయరంగంలో అనుసరిస్తున్న విధానాలు గూడా పూర్తిగా విఫలమైనాయని ఆచార్య కృపలానీ నేడు లోక్‌సభలో కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉద్ఘాటించారు.

ఆచార్య కృపలానీ

"అంతేకాదు ఈ మంత్రిమండలి ప్రజాస్వామ్య ఆర్థిక సంక్షోభంలోకి దింపివేస్తున్నది చైనా ప్రమాదంవల్ల ఏర్పడ్డ విపత్కరమైన పరిస్థితి ఈ తన విధానాలతో ప్రజల నైతిక బార్థాన్ని బలహీనపరుస్తున్నది" అని కూడా ఆయన స్పష్టం చేశారు

లోక్‌సభలో ఒక్క కమ్యూనిస్టు ప్రతిపక్షాన్ని మినహాయించి, మిగిలిన అన్ని ప్రతిపక్షాలతరఫున ఆచార్య కృపలానీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు దీనిమీద ఇన్నాళ్లు మూడురోజులపాటు చర్చ జరుగుతుంది

సభలో జరిగే ఈ చర్చను శ్రద్ధగా వినడానికి ఆసక్తికరంగా ఆసక్తి అధికంగా వచ్చారు ప్రేక్షకుల గ్యాలరీలన్నీ క్రిక్కిరిసిపోయినాయి. ఆచార్య కృపలానీ దాదాపు ఒకగంటపాటు ప్రభుత్వంపై తమ తీవ్రదండయాత్రను సాగించారు వర్షులు ఆయన ఈ ప్రసంగాన్ని సావధానంగా విన్నారు

తమ ప్రసంగాన్ని ముగిస్తూ ఆచార్య కృపలానీ 'దేశంలో ఇంకో ప్రభుత్వం ఏర్పడేందుకు, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా తిరిగి జనరల్ ఎన్నికలు జరపాలి' అని మాటిచ్చారు

ఆచార్య కృపలానీ ఇంకా ఇట్లా అన్నారు "దేశంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది ఎవరు అని చాలామంది కాంగ్రెస్ వాదులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు ఈ ప్రభుత్వం అధికారంలోనికి దిగితే ఎవరు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు? అని గూడా అడుగుతున్నారు ఈ ప్రభుత్వం పోతే, దేశంలో తిరిగి ఎన్నికలలో ఎవరు గెలిస్తే వారే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తారు

ఆ ఎన్నికలలో పార్టీకి అధికసంఖ్యాబలం లభించినచోటనే అప్పుడు మిత్రత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు

"ప్రపంచంలో ఇంగ్లండులోను, అమెరికాలోను మాత్రమే రెండే పెద్దపెద్ద రాజకీయ పక్షాలు వున్నాయి తక్కిన ప్రజాస్వామ్య రాజ్యాలన్నింటిలోను మిశ్రమ ప్రభుత్వాలే ఏర్పడుతున్నాయి అటువంటి ప్రభుత్వాలు బాగా గూడా పనిచేస్తున్నాయి.

"అట్లాగే దేశంలో గూడా ఒక్క రాజకీయ పక్షమే అధికారంలోకి రాగల అంత బలంగా ఎన్నికల్లో వెళ్లాలని ఎక్కడాలేదు ఏ రాజకీయ పక్షము ప్రభుత్వాన్ని వెనకొల్పగల్గినంతటి బలంతో రాష్ట్రంలోనో, అప్పుడు కొన్ని పక్షాలు కలిసి దేశానికి ఒక ప్రభుత్వాన్ని ప్రసాదించవచ్చు"

ఆచార్య కృపలానీ ఈ ప్రకటనను సభలో ఈ తీర్మానాన్ని బలపరుస్తున్న ప్రతిపక్షాల పార్టీలవారితో మెచ్చుకున్నాయి అభినందించాయి.

ఆచార్య కృపలానీ తమ ప్రసంగంలో పంచవర్ష ప్రణాళికలనుగూడా విమర్శించారు "ఈ ప్రణాళికలో ఏదో ఘోరమైన దోషంవుంది పాటిని రచించడము దోషభూయిష్ఠంగావుంది అమలుజరపడం అంతకన్నా దోషభూయిష్ఠంగావుంది" అన్నారు

ఆచార్య కృపలానీ మాట్లాడుతూ వున్నంతసేపు ప్రధానమంత్రి, ఆయన అదుపులోపెట్టుకొన్న అంశాలను కాగితమీద వ్రాసుకుంటూ కూర్చున్నారు

అమ్మో ఎన్నో లేగ్గా పార్లమెంటుకు వచ్చిన అవతరం ఆచార్య కృపలానీ లోక్‌సభలో మాట్లాడటం ఇదే ప్రథమం ఈ ప్రసంగంలో ఆయన ఇంకా ఇట్లా అన్నారు

"ఇప్పుడు మమ్మల్ని ఈ తీర్మానాన్ని బలపరిచిన 73 మంది సభ్యులే ఇదుగో బలపరుస్తున్నారని ఎవరో అన్నారు నా వెనకవున్న బెంచీలు బలిమి కాంగ్రెస్ వైపు వున్న బెంచీలు బలిమికన్నా ఘనమైనది

"కాంగ్రెస్‌కు గత ఎన్నికలలో దేశంలో మొత్తం వోట్లలో 45 27 శాతం వోట్లు మాత్రమే వచ్చాయి. తక్కిన ప్రతిపక్షాలకు అన్నింటికి 54 76 శాతం వోట్లు వచ్చాయి ఇప్పుడు కమ్యూనిస్టులు మా యీ తీర్మానాన్ని సమర్థించనిమాట నిజమే అయినా, ఒక్క విషయంలో మాతో వారికి సామ్యం వుంది. వారికిగూడా ఈ ప్రభుత్వంలో విశ్వాసంలేదు శ్రీ ఇంద్రజిత్‌గుప్త (కమ్యూనిస్టు) మాకు మీ యందుగూడా విశ్వాసం లేదు

ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై కమ్యూనిస్టువర్గం తరఫున శ్రీ హరేన్ ముఖర్జీ మాట్లాడుతూ 'ఈ తీర్మానాన్ని మాపార్టీ పూర్తిగా బలపరచడం లేదు" అని చెప్పారు

"మేం కోరుకున్నదల్లా, ఇప్పుడు ప్రధానమంత్రి వర్గం పోవాలని అభివృద్ధి విరోధకులైన మంత్రులు మన వారిలో ఆర్థికమంత్రి, అహార మంత్రి అగ్రగణ్యులు, తొలగించి ప్రధాన మంత్రి, మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని మాత్రమే"

"తటస్థవిధానాన్ని అవహేళన చేస్తూ ఆచార్య కృపలానీ అమెరికా చిన దోరణితో మేము ఏ మాత్రమూ ఏకీభవించడం లేదు" అని హీరేన్ ముఖర్జీ స్పష్టంచేశారు

తరువాత వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం, సమష్టి విమాన విన్యాసాల ఏర్పాటు— వీటిల్లో ప్రభుత్వ విధానాన్ని ఆయన నిశితంగా విమర్శించారు 'విమాన విన్యాసాలు' 'గగనరక్షా పథకాని'కి మరో ముద్దుపేరు విమాన విన్యాసాలు నెహ్రూ ప్రభుత్వం చెబుతున్న దానికంటే చివరకు భిన్నంగా ఉండవచ్చు" అని ముఖర్జీ హెచ్చరించారు

ఆచార్య కృపలానీ మాట్లాడుతూ "ఇంతకు పూర్వం కమ్యూనిస్టులు విడిగా అవిశ్వాస తీర్మానం లేదల నందున, వారికిగూడా ప్రభుత్వంలో విశ్వాసంలేదని స్పష్టమైంది" పింగిల్ బ్యాన్‌పెరబల్ ఓటింగ్ పద్ధతిని ఎన్నికలు జరిగి ఉన్నట్లయితే కాంగ్రెస్ కన్నా, ప్రతిపక్షాలు ఎక్కువమందినే గెలిపించుకో గలిగేవి ఇప్పటి వోటింగ్ పద్ధతి ప్రకారం ప్రభుత్వానికి అల్పసంఖ్యాకమే వచ్చేట్లు వచ్చినా ఈ సభలో మెజారిటీపార్టీ అయింది' 'అన్నారు

తుపాకీ కాల్పులతో జైలు వార్డరు మృతి

షిమోగా (మైసూరు), ఆగస్టు 19

షిమోగాజిల్లా జైలు వార్డరు శ్రీ హనుమంతప్ప రైఫిల్‌గుళ్ళతో గాయపడి మరణించాడు నేటి ఉదయం జైలుగేటు లోనికి ప్రవేశించటంతో రైఫిల్ కాల్పులు జరిగినవి గాయపడినాయి వెంటనే అతడు మరణించాడు వార్డరు వద్ద ఆయుధాలేవీ లేవని పోలీసులు తెల్పారు అతని వయస్సు 32 సంవత్సరాలు

దర్యాప్తు జరుగుతున్నది ఇంతవరకు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదు

నెహ్రూతర్వాత కాంగ్రెస్‌కు సమష్టి నాయకత్వం

ప్రతిపక్షాలు రాజ్యమేలేరోజు వస్తే మూడునెలల ముచ్చటేనని సంజీవరెడ్డి వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 19

కొత్త కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పదవికంటె పార్టీ ప్రధానమనే కామరాజ్ తీర్మానం అమలుస్థితి వచ్చే అక్టోబర్‌లో జయపూర్‌లో అఖిలభారత కాంగ్రెస్‌సంఘ వార్షిక సమావేశం జరిగేటప్పటికి ఇదమిద్ధమైన రూపానికి రాగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు

కాంగ్రెసు కార్యవర్గసభ్యత్వం కూడా కల శ్రీ సంజీవరెడ్డి విలేకరులతో సీనియర్ పాటి జరుపుతూ పార్టీపదవులకు వారు కుల సేవను ఎంత లాభదాయకంగా వినియోగించుకో వచ్చునన్న అంశంపై ఆగస్టు 23వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశం కన్నా కార్యవర్గం నిర్ణయించవచ్చునట్లు వెల్లడించారు

ఇకమీదట కాంగ్రెసు, దేశానికి సమష్టి నాయకత్వం వహించగలదని సూచించారు

ఒక్కగాంధి, ఒక్క నెహ్రూ

"భారతలో ఒక్క గాంధీయే, ఒక్క నెహ్రూయే వుండగలరు. మరెవ్వరికీ వీరి అంత జనాభిమానం వుండదు నెహ్రూ తర్వాత కాంగ్రెసుకు సమష్టి నాయకత్వమే శరణ్యం అదే బాధ్యతను సమష్టిగా నిర్వహించ లుగుతుంది' అని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు

ముఖ్యమంత్రి తల గోష్ఠిలో పేర్కొన్న కొన్ని ముఖ్యవిషయాలివి

"ప్రస్తుత రిస్థితులలో కామరాజ్ సూత్రమే అదర్శప్రాయమైనది దీనితో అనుబంధపరచ లేనిట్టి మరికొంత వెలోల్లో ఇది ఇదమిద్ధమైన కార్యరూపంలోకి రాగలదు

భావనగర్ సమావేశంలో మేము కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకాలం పదేసి సంవత్సరాలు వుండాలని సూచించివున్నాము ఇప్పటికీ అది మరణశాసనమేనని నా అభిప్రాయం పదవులపై ప్రేమదేశానికి ప్రతిపక్ష కాంగ్రెస్‌కూ ఎంచిది కాదు అ సరమైతే కొందరిని బలవంతాన్నయినా పదినుంచి తప్పించి ఇతరకార క్రమానికు నియోగించాలని కామరాజ్ "భాషణం" కాంగ్రెస్‌కు పునరుజ్జీవన మిస్తుంది

"కాంగ్రెస్ ప్రతిపక్షమై పోయేపని మనం ఎదేమోనని మే మేమీ భయపడడంలేదు ప్రతిపక్ష నాయకుడవడమంటే నాకే తో సరదాకూడా అయితే కాంగ్రెస్‌తప్ప మరే ప్రతిపక్షమూ అధికారంవహించే ధీమా కలిగి వుండలేదు

ప్రతిపక్షం బతుకు

పోనీ ఒకవేళ ప్రతిపక్షమే అధికారంలోకి వస్తుందనుకొందాము వారు మూడు నెలలైనా పాలించగలరా? నేనే నా ప్రశ్న

ఏ ఎస్ పీ, పోషకమ్టు, స్వతంత్ర పార్టీలు చాలా సమస్యలపై బద్ధ శత్రుత్వం వహించి వున్నవి ఒక్కొక్కరు ఒక్కొక్కదిగా వెనుకలాడుతున్నారు అటువారు ప్రభుత్వ రథ సారథ్యం వహించగలరా?

లోహియాగారు హిందీ మట్టుకే ప్రభుత్వ భాష కాదగువంటున్నారు రాజాజీ ప్రభుత్వం అంగం అధికారభాషగా అమరిమై పోవాలంటున్నారు రంగాగారు వ్యక్తిగత పోరాటాలే అనుచరులతూను స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌కు తాను రాదలచలేదన్నారు అంటేవారి పార్టీఅయిన స్వతంత్రపార్టీవారు పెరేడ్‌కు పోరె వుంటారన్నమాట ప్రతిపక్షాల మధ్య బలికి కె, అంతమ్మకు ఎంకా వేరే విదర్భవాలు ఎందుకు?

సామ్యవాద లక్ష్యానికి దేశాన్ని తీసుకొనివెళ్లగల వీక్షకవస్త్ర కాంగ్రెస్, కాంగ్రెస్, కాంగ్రెస్"



చైనాతో వివాదం: కొలంబో రాజ్యాలు ప్రత్యామ్నాయప్రతిపాదనేదీ చేయలేదు

ప్రధాని ప్రకటన: లోక్‌సభలో ప్రశ్నల వర్షం

ఢిల్లీ వైఖరిలో మార్పులేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 :

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా అంగీకరించని కారణంచేత ఐక్య అరబ్ రిపబ్లిక్‌గాని, లేక కొలంబోరాజ్యాలలో మరే ఇతరరాజ్యంగాని సరిహద్దు వివాదాన్నిగూర్చి వేరే ప్రతిపాదనను దేన్నీ భారత ప్రభుత్వానికి అందజేయలేదని, అట్టి ప్రతిపాదన ఏదీ భారతప్రభుత్వానికిఅందలేదని ప్రధానమంత్రిశ్రీనెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ "చైనా, భారతదేశాలు, కొలంబో రాజ్యాలు అరుకలిసి సమావేశం జరపడాన్ని గురించిన ప్రతిపాదన ఏమీ లేదని" కూడా ఆయన విశదం చేశారు

ప్రధాని నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు; "భారతదేశానికి సంబంధించినంతవరకు, పూర్వం ఈ విషయంలో ప్రకటించిన వైఖరిలో ఎట్టిమార్పులేదు (కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరిస్తేనే చైనాతో మంతనాలు జరుగుతాయి) ఈలోగా మనం మన రక్షణపటిమను పెంపొందించుకుంటూ వుంటాము"

కొలంబో ప్రతిపాదనలను చైనా విరుద్ధము తిరస్కరిస్తూవున్న పరిస్థితిని పురస్కరించుకొని, భారత ప్రభుత్వం మీద చర్చలు తీసుకుంటున్నదని, ఈ విషయంలో కొలంబో రాజ్యాలకు కొత్త ప్రతిపాదనలు ఏమన్నా చేస్తుందా? అని శ్రీ నెహ్రూను అనేకమంది సభ్యులు పశ్నించారు

అందుకు శ్రీనెహ్రూ ఇట్లా సమాధానం చెప్పారు 'కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరిస్తూ వుండటంవలన మన వైఖరి ఏమీ వాలాసార్లు స్పష్టంచరుస్తూనేవున్నాము చైనా ఈ తిరస్కారంవల్ల కొలంబో రాజ్యాలవారుకూటి వివరాన్ని వ్యక్తంచేస్తూవున్నారు చైనా తిరస్కారాన్ని గురించి, మొండితనాన్ని గురించి, ఇతర వివరణలను గురించి ఎప్పటికి అప్పుడు కొలంబో రాజ్యాలకు తెలియచరుస్తూనే వున్నాము మీకు ఇదివియ్యాలి, అదివియ్యాలి—అన్న మాత్రం మనం వారి చెప్పడంలేదు అట్లా చెప్పడంకూడా భావ్యం కాదు ఏ దేశము అట్టి 'ఆదేశాల' పద్ధతిని అంగీకరించదు పరిస్థితి ఎట్లా వున్నదీ వారికి తెలియజేశాము ఆ తర్వాత ఏమి చేయాలో వారు ఆలోచించుకోవలసి వుంటుంది

శ్రీ తిరిడ్ చౌదరి తిరిగి ప్రశ్నించారు ప్రధాని శ్రీ ఆలీబ్రీ గాని, లేక ఈప్పుడు ప్రభుత్వం కాని, చైనాతో ఆగాదను రిష్కరించుకొనే విషయంలో ఇతర మార్గాలను సూచించ వలసిన భారత ప్రభుత్వానికి మాచించారా? చైనాతో ఇందు నిమిత్తం ముఖాముఖి సమావేశానికు దిగాలని గాని, ఇతర మార్గాలని అవలంబించాలని గాని కోరారా?

శ్రీ నెహ్రూ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం కాని మరి యే యిర ప్రభుత్వం గాని ఈ వ్యవహారంలో వేరు ప్రతిపాదనలు చేయడం, అవి మనకు అందడం అనేటూ జరగలేదు ఈ వ్యవహారాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు వదలడం భారత ప్రభుత్వానికి సమ్మతమ అందరికీ తెలిసిందే. భారతప్రభుత్వమే ఆ ప్రతిపాదనమీదేవున్న సంగతి సభవారి తెలుసు అంతేగాక ఇదులో ఉభయపక్షాలకు సమ్మతమైన దేశాల తాలూకువ్యక్తుల పరిష్కర్తృత్వాన్నీ ఈతగాదాను సమర్థించడంగూడా మనకు సమ్మతమే ఆ ప్రతిపాదనకు గూడా భారతప్రభుత్వమే చేసివున్నది

అంతేకాదు శ్రీ కామత్ ప్రభృతులు చేసిన ప్రశ్నలకు సమాధానంగా, శ్రీమతి లక్ష్మీమేనన్ ఇట్లా చెప్పారు 'చైనావారు ఒకవంక కొలంబో ప్రతిపాదనలు ప్రతిపాదిస్తూ ముఖాముఖి సమాలోచనలు ప్రారంభంకావాలి అంటూ, ఈ కోవంక ఆ ప్రతిపాదనలు వ్యర్థం అయిపోయే రెండు షరతులను ఎదిస్తున్నారు చైనావారి ఎట్లావున్నా ఆదేశంతో ముఖాముఖి సమాలోచనలకు దిగాలని భారతదేశాన్ని కొలంబోరాజ్యాలు కోరుతున్నాయన్నమాటల్లో నిజంలేదు

"అలక్‌లో విస్పష్టాన్యప్రాంతంలో చైనావారు తమపేర కేంద్రాలను అధికంచేసుకున్నారగతి, అవన్ కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధమన్న సంగతి భారత ప్రభుత్వంవారికి తెలుసును" అని శ్రీ కామత్‌చేసిన ఇంకో ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు

కొలంబో ప్రతిపాదనలపై భారతదేశానికి ఒక విధమైన వివరణలు, చైనాకు ఇంకో విధమైన వివరణలు ఇచ్చినట్లు చేయబడిన ఆరోపణలు సింహళప్రధాని శ్రీమతి భండారనాయకే ఖండించి వున్నవి సంగతిని గూడా ప్రధానమంత్రి శ్రీమతి రేణు చక్రవర్తి ప్రశ్నకు సమాధానం ఇస్తూ సభవారి దృష్టికి తెచ్చారు

"రెండు దేశాలకు ఒకేవిధమైన వివరణలు ఇవాము అని శ్రీమతి బండారునాయకే అన్నారు" అని శ్రీ నెహ్రూ చెప్పారు

శ్రీ వాజ్‌పాయ్ విసుకంగా నైనా వారే భారతదేశాన్ని వంచి కొలంబో ప్రతిపాదనలు అంగీకరించకుండా ముఖాముఖి సంభాషణకు ఒప్పుకునేట్లు లోపడడం కోసం మన పరిపాదుల్లో సౌన్యాన్ని కేంద్రీకరిస్తున్నట్లు భావించవచ్చునా? వారి ఉద్దేశాలలో ఇది ఒకటి అవునా?

శ్రీ నెహ్రూ ఎవరి అర్థాలు వారు తీసుకుంటే గొరవ సభ్యుడు చెప్పిన అర్థం చెప్పడానికి గూడా ఇక్కడ సావకాశం వుంది.

కేంద్రమంత్రుల విదేశీ పర్యటనలు

రెండుమాసాల్లో రు 130 వేలు ఖర్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 ఈ సంవత్సరం మే, జూన్ మాసాల్లో 11 మంది కేంద్ర మంత్రులు విదేశపర్యటనకు వెళ్లి వచ్చినందుకు రు 1 29,900 ఖర్చు యింది

పార్లమెంటుకు తెలుపబడిన యీ మొత్తంలో కొందరు మంత్రుల ప్రయాణ, దినభత్యాల బిల్లులు చేరి ఉండలేదు

ఈ 11 గురు మంత్రుల్లోను శ్రీ యస్ కె పాటిల్ ఎక్కువడబ్బు ఖర్చుపెట్టారు ఆయన ఫ్రెంచ్, స్విట్జర్లాండ్, బ్రిటన్, అమెరికా, ఉపఖండాలలో పర్యటించిందుకు రు 46 307 ఖర్చుఅయింది.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడుగ శ్రీ బ్రహ్మయ్యే ఉండాలి

అధికారవర్గం పట్టుదల: రాజీ కష్టసాధ్యమవుతుందని ప్రత్యర్థుల వాదం

ముఖ్యమంత్రి సలహాపై మంత్రుల రాజీనామాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 19

ముఖ్యమంత్రి, ఇంకా ఇతరమంత్రులు తమ పదవులకు రాజీనామా ఇచ్చినా, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారే ముందు గూడా వుండాలని అధిష్ఠాన వర్గాన్ని తాము ఢిల్లీలోవుండిగా ముఖ్యమంత్రి కోరారని, ఈ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షస్థానం విషయమై అధికార కాంగ్రెస్‌వర్గం పట్టుదలతో వ్యవహరిస్తున్నదని తెలియవస్తున్నది

అయితే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో శ్రీ బ్రహ్మయ్య ఉండే పక్షంలో రాజీ మలభతరం కాదని, ఆయన ఆ పదవిలో లేకుండా ఉంటే మలభతరం అవుతుందని ప్రత్యర్థి వర్గం నాయకులలో ఒకరు అన్నారు

అయితే ముఖ్యమంత్రి ఢిల్లీలో అధిష్ఠాన వర్గానికి శ్రీ బ్రహ్మయ్య విషయంలో గట్టిగా చెప్పివచ్చారు గనుక, ముఖ్యమంత్రి రాజీనామా ఆమోదించబడినా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బ్రహ్మయ్యగారే ఉండే అవకాశము ఉన్నదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి వ్యతిరేకులైన వారు అంటున్నారు.

ముందు కానవ సభానాయకుని సంగతి ఈ 23వ తేదీ కొత్తమంత్రి వర్గము పెట్టాలని మొదటి వారానికి నిర్ణయించిన తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవస్థలో రాజీ పీకట్రీగంగా చేసుకోవచ్చునని కొందరు అంటున్నారు.

మంత్రుల రాజీనామాలు

ఈలోగా రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న 8 మంది పెద్ద మంత్రులు, ఆరుగురు చిన్న మంత్రులు, అంతా తమ రాజీనామా పత్రాలను విన్న ముఖ్యమంత్రికి అందజేశారు రాష్ట్రంలో శ్రీ కామరాజ్ తీర్మానాన్ని అనుసరించి జరగవలసి ఉన్న మార్పులకు అనుగుణంగా ఈ రాజీనామాలు చేయబడినట్లు తెలుస్తున్నది

ఇది ఇట్లా ఉండగా ముఖ్యమంత్రి తమ సహచరులలో మంత్రులలో కొందరు పంచన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని చెప్పినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవస్తున్నది

అదిలో ముఖ్యమంత్రి రాజీనామాచేస్తే ఇతర మంత్రులు ఇవ్వ నవసరము లేదని వారు గూడా రాజీనామా విచ్చినట్లుగా ముఖ్యమంత్రి భావించినా, ఇతర రాష్ట్రాలలోనూ మంత్రులు గూడా రాజీనామా లిస్తున్నందువల్ల ఆంధ్రప్రదేశ్ గూడా అంచవంగా ఆ మార్గాన్నే అనుసరించడం మంచిదని ముఖ్యమంత్రి భావించినందువల్ల విస్తృతసహచరుల రాజీనామాలను ఆయన గ్రహించినట్లు గూడా అభిజ్ఞులు చెబుతున్నారు

ఆయుధాల ఉత్పత్తి

ఆరు కొత్త ఫ్యాక్టరీలు: చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 రక్షణసామగ్రి ఉత్పత్తి పెంచడానికి చేపట్టిన మొదటి దశ కార్యక్రమంలో, కొత్తగా ఆరు ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ప్లానులు తయారైనవని రక్షణమంత్రి శ్రీ వై బి. చవాన్ ఇవాళ లోక్‌సభలో వెల్లడించారు

ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలలో 63–64 లో మొత్తం రు 100 కోట్లు విలువగల ఆయుధ సామగ్రి తయారుచేయాలని అంచనా వేయబడిందని, అంటే 1961–62 లో తయారైన సామగ్రి విలువకంటె రెట్టింపు అని శ్రీ చవాన్ చెప్పారు

ఇప్పుడు తయారుచేసే ఆయుధసామగ్రి ఉత్పత్తిని బాగా పెంచడానికి, కొత్తరకాల ఆయుధాలను కూడా తయారుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కూడా ఆయన తెలియజేశారు

రక్షణావసరాలకు పరిపోయివున్న రవాణా విమానాలన్నవని, కనీసం 16 కంటె విమానాలు మనకు అమ్మజూపిందని అవసరమైతే అలాంటి విమానాలను ఇతరరాష్ట్రాలు ప్రభుత్వం కొంటుందని చెప్పారు 748వ్రో విమానోత్పత్తి విరమించాలని టాటా సంస్థం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించలేదని ఆవిమానం ఉత్పత్తికొనసాగిస్తుందని స్పష్టం చేశారు

బొంబాయిలో రేవు కార్మికుల సమ్మె

మునిసిపల్ సిబ్బంది సమ్మెకు సానుభూతి: నిషేధాజ్ఞను ఉల్లంఘించగా 6 గురి అరెస్టు

బొంబాయి, ఆగస్టు 19

మునిసిపల్ కార్మికుల సమ్మెపట్ల సానుభూతి సూచకంగా

గత అర్థరాత్రి వేళనుంచీ టాక్సీడ్రైవర్లూ, నేటి ఉదయం నుంచీ రేవుకార్మికులూకూడా సమ్మె ప్రారంభించారు

పెద్దహోటళ్లు కొన్నిటిలో క్రిందతరగతి సిబ్బంది చాలామందికూడా గత రాత్రి 12 గంటలనుంచీ సమ్మె ప్రారంభించినటు తెలిసింది

రేవుకార్మికుల సంఖ్య 35,000 'కార్మికవర్గంపై రక్షణ నిబంధనలను కనీవినీ ఎరుగని విపరీత ధోరణిలో అమలు జరుపుతున్నందుకూ, మునిసిపల్ సిబ్బందిని దారుణ దమనీతికి గురిచేస్తున్నందుకూ' నిరసనగా నేడు సమ్మె ప్రారంభించినట్లు ఈ కార్మికుల సంఘం కార్యదర్శి ఎస్ ఆర్ కులకర్ణి ప్రకటించారు

ఉదయం 9 గంటలనేళ నిషేధపు ఉత్తరువును ఉల్లంఘించిన దుకు 6 గురు రేవు కార్మికులు అరెస్టు చేయబడ్డారు

విన్న పోలీసులు రక్షణ నిబంధనల క్రింద, పోలీసు చట్టంక్రింద 73 మందిని అరెస్టు చేశారు ముని సిపల్ సిబ్బంది సమ్మె ప్రారంభమైందిలగాయతు వారంరోజుల్లో 850 మంది అరెస్టుచేయబడినారు వారిలో 200 మందిని విడిచిపెట్టారు.

రేవు కార్మికులసమ్మె బుధవారం ఉదయం మొదలైనదని తెలిసింది

బస్సు డ్రయివరుకు ద్రావకం గాయాలు

చండన్‌శాడలో ఒకగుంపు బి ఇ ఎస్ టి కి చెందిన ఒక బస్సును ఆపి, డ్రయివరుపై ఆసిడ్‌పోశారు అతనికి గాయాలు కాగా పోలీసులు అతనిని ఆస్పత్రిలో చేర్చారు

మునిసిపల్ సిబ్బంది సమ్మె ప్రారంభమైన తర్వాత జరిగిన తొలి దౌర్జన్యం ఇదేనని పోలీసులు అన్నారు

లోక్‌సభలో ప్రస్తావన

బొంబాయి సమ్మె పరిస్థితిపై వేరే చర్చ జరగాలని ప్రతికూలపక్షాల వారు నేడు లోక్‌సభలో కోరారు పాతిక మిసిలనేవు పెద్ద రథసారథి జరిగిన మీదట సభాపతి ఈ అంశం ప్రస్తావనకు సమ్మతించారు

ఈలోగా సమ్మెకు సంబంధించిన సమాచారం సేకరించి, సాయంత్రం సభలో ఒక ప్రకటన చేయటానికి ప్రయత్నించవలసిందిగా ఆయన కార్మిక మంత్రికి ఆదేశించారు

ఈ విషయమై శ్రీ ఎస్ ఎం జోషీ ప్రభృతులు ప్రతిపాదించ దలచిన వాయిదా తీర్మానానికి సభాపతి స్థానంలో వున్న ఉపసభాపతి అనుమతి ఇచ్చలేదు తర్వాత శ్రీ హెచ్ వి కామత్ సభాధ్యక్షత ప్రతిపాదన ద్వారా ఇదే అంశాన్ని తీసుకురావటానికి ఆయన అనుమతించారు దానిపై చాలా మంది సభ్యులు ఆక్షేపణ లెత్తినారు తాము చేసిన ప్రకారం చేయటానికి తమకు హక్కుకలదని, సభాపతి నిర్ణయాన్ని సవాల్ చేయటానికి వీలేదనీ ఉపసభాపతి అనగా గడబిడ ప్రారంభమయింది.

భారత-చైనా హద్దున రష్యా విమానాలు

ప్రభుత్వానికి తెలియదని నెహ్రు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 భారత చైనా సరిహద్దుమీదుగా రష్యన్ విమానాలు గస్తీ చర్యలు జరుపుతున్న వార లేమి ప్రభుత్వానికి అందలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో శ్రీ హెచ్ వి కామత్‌కు తెలియజేశారు

భారత వాయుమార్గ వుల్లంఘన గావించలేదని చైనా తమమధ్య చెప్పడాన్నిబట్టి చైనా సైన్యం సంచలనాన్ని గమనించడానికి రష్యన్ విమానాలు మన సరిహద్దుల్లో సంచరిస్తున్నట్లు చైనాకు అనుమానం కలిగిందని భావించవచ్చునా? అని కామత్‌చేసిన ప్రశ్నకు శ్రీనెహ్రూ అలా బదులు చెప్పారు.

శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ చవాన్ చైనావారి ఉల్లంఘనల గురించిన ప్రశ్నకు సమాధానమిస్తూ, విదే విమానాలను కాల్చివేసే అధికారం మన విమానబలానికి కలదని, కాని ఈ విమానాలు రివ్వున రావడం, పైగా దాదాపు 40 వేల అడుగుల ఎత్తున తిరగడం మూలంగా చిక్కు కలుగుతోందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ రెండవ నోటీసు

కర్నూలుజిల్లాలో యీ క్రింద వివరించిన వివిధ ప్రదేశములలో మందుసరికి అత్యవసరముగా కొత్త పన్ను కట్టుబడుటకు 7-9-63 తేదీ మధ్య 3 గంటలవరకు అనంతపురము నందలి తమ కార్యాలయములో, అనంతపురం సర్కిల్, కడప్పుడి సూపరింటెండింగ్ ఇంజనీరు పాలన నీలుపేన రెండవ్లు అందుకొనవలయును

I. కర్నూలుజిల్లా, పిరిపల్ తాలూకాలో, ఛాయుపేట మరియు తెల్లపురి మధ్య

II కర్నూలుజిల్లా, కోయిలకుంట్ల తాలూకా, లింగాల మరియు వెల్లంపేటమధ్య

III కర్నూలుజిల్లా, నంద్యాల తాలూకాలో మద్దూరుమధ్య.

2. రెండవ వివరములు, ప్లానులు, షెడ్యూళ్లు, వగైరాలు గల నిర్మిత రెండవ పాకెట్లు, కావలసినవారు పని దినాలు క్రింద 15 (పదుహేనుదూపాయలు)న్నూ + 0-30న పై (ముప్పదినయా పైసలు మాత్రము)న్నూ చెల్లించి మొత్తంగా రు 15-30(పదునైదు రూపాయలు, ముప్పది నయా పైసలు) మాత్రముపైన తెలిపిన మనుకు వేరువేరుగా చెల్లించి, దరఖాస్తుమీద అనంతపూరుజిల్లా అదనపు కలెక్టర్, సీడబ్ల్యుడి ఇంజనీరు వారి పేరిటగు ద్వారా ఆఫీసు పనిదినములలో 27-8-63 న తేదీనుండి 6-9-63 తేదీ వరకు (రెండు దినములు చేర్చుకొని) పొందవచ్చును. ఒకవేళ పై దాఖలుమొత్తాలు చెల్లించిన పిమ్మట యేదైతిలోగాని తిరిగి ఇవరాదు

3 పై మూడు మనుకు, రెండవ వెంట చెల్లింపవలసియున్న ఎర్నెస్టు పిమ్ము, యీ క్రింద తెలుపబడినది

1 రాయపాడు—తెల్లపురి మధ్య పనికి రు. 3500 (మూడువేల అయిదువందల రూపాయలు మాత్రమే).

2. లింగాల — వెల్లంపేడు మధ్య పనికి రు. 3500 (మూడువేల అయిదువందల రూపాయలు మాత్రమే).

3 మద్దూరు సమీపమున రు 5000 (అయిదువేల రూపాయలు మాత్రమే)

ఎర్నెస్టు పిమ్ము లోపలనుగానే వుంటూ, రెండవ దాఖలుమొత్తము అతవర్చిన రెండవ పోటీలో తెలిపిన విధముగా ప్రభుత్వ ఖజానాలో చెల్లించవలెను ఎర్నెస్టు డిపాజిట్టు తిమ్మ క్రింద కాల్ డిపాజిట్టు రసీదులు, మతియు సేలింగ్స్ సర్టిఫికేట్లు లేదా రూపాయలో మినహా, కేక పెక్యూరిటీలు అంగీకరించబడవు.

4. ప్రతి రెండవ వెంట 8-9-62 తేదీకి ముందుగాని తేదీన జరుగెడ అధికారం గల అధికారిచే జారీచేయబడిన ఇన్‌కంటాక్సు సెర్టిఫికేట్ సర్టిఫికేటు అతవరించవలెను.

5 రెండవ పారము, కంట్రాక్టు—ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వారి స్టాండర్డు సీనర్కు రు 2 పారము ప్రకారము పొందగలరు

(సం) ఎస్ గోపాలన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు సీడబ్ల్యుడి,
అనంతపూరు సర్కిల్, అనంతపూరు

క్రీడారంగం

రాల్‌స్టన్ ప్రజ్ఞవల్ల అమెరికా విజయం

మెక్సికోతో డేవిస్‌కప్ పోటీ: ఇప్పటికి 3-1 మ్యాచీలు ఆధిక్యత

బాస్టన్, ఆగస్టు 19: నిన్న నిక్కడ అమెరికామండలం డేవిస్‌కప్ టెన్నిస్ సెమి ఫైనలులో అమెరికా మెక్సికోపై 3-1 మ్యాచీల ఆధిక్యతనహించి మండలం ఫైనలులో పెనిజాలాతో పోటీచేసే అర్హత సంపాదించుకొన్నది డబుల్స్ పోటీలో ఓడిన మెక్సికో (1-2). రివర్స్ సింగిల్సులో కూడా ఓడిపోయింది (1-3). రాల్‌స్టన్ (అమెరికా). ఒమూనా (మెక్సికో)ను ఓడించి టెన్నిస్‌వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించారు

మొన్న డబుల్స్‌లో అమెరికనులు మెక్సికో (సింబుల్డన్ సింగిల్స్ ఛాంపియన్), రాల్‌స్టన్‌లు, అమెరికా, సింబుల్డన్ డబుల్స్ చాంపియనూ శ్రేర బిమాన్, పాలపాక్స్‌లను 6,1,6-3,8-6 గేముల తో ఓడించేశారు

తరవ తప్పదాడ చేసి రాల్‌స్టన్ నేడు అద్భుతంగా విజృంభించి విజయాన్నందుకొన్నాడు అప్పటికి అమెరికా 2-1 మ్యాచీలతో ఆధిక్యత వహించింది. నిన్న రివర్స్ సింగిల్స్‌లో రాల్‌స్టన్, రాఫాలీ బుయాన్‌పై 6-1 6-3,7-5 గేముల తో విజయం సాధించాడు. ఇప్పటికి అమెరికా 3-1 మ్యాచీలతో మెక్సికోపై ఆధిక్యతనహించినట్లు ఒక చివరి (ఐదవ) మ్యాచి ఫలితం విధైనా అమెరికాయే సెమిఫైనల్ విజేతలైనట్లు

అమెరికా మండలం ఫైనలు వివిజాలకు అమెరికాకు జరుగుతుంది ఆదులో గెలుపొందినవారికి, బరోసామండలం విజేతలైన ఫ్రెంచ్‌కూ అంతర మండలం పోటీ సెప్టెంబర్‌లో ఇంగ్లండులో జరుగుతుంది ఇందులో గెలుపొందిన వారికి భారత్‌కూ అంతర మండలం ఫైనలు డిసెంబర్‌లో ఒక భారత నగరంలో జరుగుతోంది. ఇక ఆదులో గెలుపొందిన దేశం, నిరుటి విజేతలైన ఆస్ట్రేలియాతో చాలెంజ్ రౌండ్‌లో అంతిమ పోటీ ఆస్ట్రేలియాలోనే జరుగనవలసి వుంటుంది.

నిరుడు మెక్సికో అమెరికాను, భారత్‌ను ఓడించి ఛాలెంజ్ రౌండులో ఆస్ట్రేలియాపై ఓడించబడింది

వర్గప్రకటనలు

కావలెను

ప్రభుత్వతీతము స్కూలుపై ఒక భరతనాట్యం ఉపాధ్యాయుడు కావలెను. నివాస వసతిగలదు ప్రిన్సిపాల్, వసతిగా గరల్స్ మల్టీ పర్పస్ హైయ్యర్ సెకండరీ స్కూలు, కాకినాడ, పి.టి. పరంగల్‌కు జరభాస్తు చేయవలెను

నవరత్న

బాపూజీ బ్యాంగ్ వర్క్సు

గంటలమ్మ చెట్టు వీధి-గుంటూరు-1 పై కంపెనీ పేరు, ఆంధ్రపత్రిక ఆగస్టు 15 న తేది వ్యతిరేకదిన పత్రికలో 'బాబూజీ' అని పొరబాటుగా ప్రకటింపబడినదని గమనింప గోరడమైనది.

వర్గ ప్రకటనలు

మే వ్యాపారాభివృద్ధికి పిలుపులు కావలసినా, భాగస్వాములు కావలసినా; మీరు నడుకులు, స్థలాలు, పాలాలు, యంత్రాలు, పశువులు వగైరా విక్రయించదలచినా, కొనదలచినా; మరి దృష్టసారాత్తు మీ రికార్డు, పశువులు, పిల్లలు వగైరా కనుబడకుండాపోయినా; అడ్డెలకు యిండ్లు, స్థలాలు కావలసినా; మరణ వార్తలు గాని, శుభవార్తలు గాని వేయ దలచినా; వ్యతిరేకములను బంధు మిత్రులకు కృతజ్ఞత తెలుప దలచినా, పిలుపు అందజేయ గోరినా, ఆంధ్రపత్రికలో వర్గ ప్రకటనల్ కింద ప్రకటించండి.

లైను ఒకటికి ఛార్జీ, రు 1-25
కనీసపు ఛార్జీ రు 5 00

వివరములకు:
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర పత్రిక, మద్రాసు-1

దక్షిణ రైల్వే

1963 ఆగస్టు 20 వ తేదినుండి యీ క్రింది బండ్ల వేళలు, రిజా క్రింది విధముగా మార్పుచేయుటయను ఇందువలన యీ క్రింది బండ్లు మద్రాస్ బీచ్ స్టేషనునుండి ప్రస్తుతం ఇచ్చిన వేరు వేళకంటే 4 నిమిషములు ఆలస్యముగా బయలుదేరును

		615 మద్రాస్ బీచ్ — తాంబరం పాసింజర్	647 మద్రాస్ బీచ్ — కంజీవరం పాసింజర్	641 మద్రాస్ బీచ్ — కంజీవరం పాసింజర్
మద్రాస్ బీచ్		గం॥ ని॥	గం॥ ని॥	గం॥ ని॥
	పాత	17-19	17-34	17-49
తాంబరం	రాత	18-14	18-26	18-41
	పాత		18-27	18-42
వెంగల్పట్టు	రాత		19-09	19-42
	పాత		19-19	19-54
కంజీవరం	రాత		20-40	21-20

పై మార్పులవలన, వెం 112 తెన్కాశి—మద్రాస్ ఎగ్మూర్ పాసింజరు మరియు విల్లుపురం—చెంగల్పట్టు సెక్షన్‌మీది వెం 114 విల్లుపురం—మద్రాస్ ఎగ్మూర్ ఎక్సుప్రెస్ మరియు కంజీవరం—చెంగల్పట్టు సెక్షన్‌మీది వెం 855 అరక్కోణం—చెంగల్పట్టు పాసింజరు మరియు నబర్బన్ సెక్షనుకు వెందిన నెంబర్లు E 135, E 137, E 139, E 141 E 143, E 145, E 167 ఎలెక్ట్రిక్ రైళ్లు— వీని వేళలో కొద్దిమార్పులు చేయబడినవి ఈ వివరములు కావలసినవారు ఆయా స్టేషన్‌మాస్టర్ల నడిగి తెలిసికొనవచ్చును

డివిజనల్ మేనేజరు, సెంట్రల్

పంచాయతీ సమితి కార్యాలయము, శింగనమల

ఈ క్రింద కమువరచిన పనులకు సీలువేసిన రెండర్లు రిజిస్టరు కాబడిన కంట్రాక్టరులనుండి కోరబడుచున్నవి

వరుస నెం	పని పేరు	ధరావతు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	రెండరు ఫారము ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
1	శింగనమలలో అదనముగా కార్యాలయ భవనము నిర్మించుట.	రు 737-50	ఎల్ ఎస్	రు 6-50	ఒక సంవత్సరము
2	దామాజీ పల్లి—నాయిని పల్లి రస్తాలో స్కెల 35/3నుండి 37/5 వరకు మరమ్మతు చేయించుట	242/-	K 2	2-50	31-3-64

2 రెండరు పెట్టదలచువారు తమ ఆస్తి మదింపు సర్టిఫికేటు (సాల్వెన్సి సర్టిఫికేటు) రెండరు ఫారములకు జతపరచవలెను

3 రెండరు షెడ్యూళ్లు 1-9-63 నుండి 8-9-63 మ॥ 3 గంటలవరకు ఆఫీసు పనివేళు దినములలో విర్మిత కాలములో సమితి కార్యాలయమునందు పైన కమువరచిన మొత్తమును చెల్లించి పొందవచ్చును

4 రెండర్లు 8-9-63 నాడు మ॥ 4-30 గంటలవరకు తీసుకొనబడి, అదే దినము 4-45 గంటలకు తెరువబడును

5 రెండర్లు తెరచునపుడు రెండరర్లుగాని, వారి ఏజెంట్లుగాని హాజరుకావచ్చియుండును

6 ప్రధాన ధరావతు సొమ్ము కార్యాలయములో ముందుగా చెల్లించి రసీదును రెండరుకు జతపరచవలెను

7 పై కమువరచిన పనులలో (2) వ పనికి రేట్లు స్కెల్లు 35/3 నుండి 36/5, 36/5 నుండి 37/5 లకు వేర్వేరుగా కమువరచవలెను

8 శింగనమల పంచాయితీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు అన్ని రెండర్లు లేక ఏ ఒక్క రెండరు ఏ కారణము లేకనే గైరుమంజూరు చేయవచ్చును

9 రిజిస్టరు కాని కంట్రాక్టర్లు ముందుగా రూ 25/—లు సమితి కార్యాలయములో చెల్లించి పనిరసీదుతోపాటు రెండరు షెడ్యూళ్ళను దరఖాస్తు పెట్టుకొనవలెను

10 రెండర్లు పేల్చుటాక్సు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు తమ రెండరుకు జత పరచవలెను

11 ఒక్కొక్క పనికి వేర్వేరు సీల్డు కవర్లలో ఆయా పని పేరు కవరుపై వ్రాసి రెండర్లు పంపవలెను

12 మిగత వివరములు సమితి కార్యాలయములో పని చేయు దినములో విర్మిత కాలమందు తెలుసుకొనవచ్చును

(సం) యం అనంతనారాయణశాస్త్రి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు
శింగనమల, అనంతపూరు జిల్లా

గౌడియమఠంలో 13 వ తేదీన శ్రీ కృష్ణజయంతి జరిగింది. శ్రీ బి టి కృష్ణమాచారి అధ్యక్షత వహించారు. ఫోటోలో శ్రీ బి. టి కృష్ణమాచారి, మఠాధిపతి జగద్గురు తీర్థగోస్వామి మహారాజ్ కె. ఎస్. రామస్వామిశాస్త్రి, ఉత్తమూర్ వీరరాఘవాచారి వున్నారు

మార్కెట్‌ధరలు

హైదరాబాద్ మార్కెట్‌కు సెలవు

హైదరాబాద్, ఆగస్టు 19 నేడు అమావాస్య అయినందున హైదరాబాదు మార్కెట్‌కు సెలవు

మద్రాస్ మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 19:

వెండి 1 కిలోగ్రాం	రు 235 00
వెండి (పిల్లధర) 10 గ్రాం	రు 2 35
వేరుశెనగ నూనె	
మద్రాసు బిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు 186-00
వేరుశెనగపిండి (7 2కిలో గ్రాముల బస్తా)	31-50
ఆముదం (100 కిలోగ్రాం)	
తిరువణ్ణామలై	రు 143 00
వేరుశనగకాయలు (పేలుకరం పంట 80 కిలోగ్రాం)	
బోల్డు	78—00
మధ్యరకం	81—00
ఎండుకాలవు పంట	77—00
కొబ్బరినూనె (16 5 కిలోగ్రాం)	
క్లీన్ యం యన్	రు 49—00
అరోవ్	రు 47—75
రాజ	రు 47—75

నాగార్జున సాగర్‌కు వేధీ దంపతులు

శ్రీశైలంలో ధర్మసత్రానికి శంకుస్థాపన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19, ఆంధ్ర ప్రదేశ్ అర్థికశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ ఉదయం కారులో మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ వెంట నాగార్జున సాగర్ వెళ్ళారు వారితో మద్రాసు గవర్నరు పతిమణి శ్రీమతి మేధీ శ్రీమతి కాసు రామమ్మ, దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి వదాలక్ష్మి గూడా వెళ్ళారు

రేపు ఉదయం నాగార్జున సాగర్‌లో బయల్దేరి వారు కారులో శ్రీశైలం వెడతారు, ఎల్లుండి ఉదయం మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ శివాజీ గోపురమునకు ఉత్తరమున శ్రీశైలంలో వేములవాడ దేవస్థానంవారి నిధులతో కట్టే ధర్మసత్రానికి శంకుస్థాపన చేస్తారు ఈ ఉత్సవానికి అర్థికశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు

మద్రాసు గవర్నరు దంపతులు, అర్థికశాఖ మంత్రి దంపతులు రేపు సాయంత్రం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునుల దర్శనం చేసుకుంటారు సాయంత్రం శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని దర్శిస్తారు మద్రాసు గవర్నరు 21 న కర్నూలువచ్చి గుత్తిమీదుగా మద్రాసు వెడతారు అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాదు వస్తారు

మద్రాసు గవర్నరు దంపతులు గౌరవార్థమై నిన్న అర్థికమంత్రి తమ బసలో విందు చేశారు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు పాల్గొనగా యీ విందు జరిగింది

ఈత పోటీల వివరాలు:

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 18 —ఆంధ్రప్రదేశ్ ఈత ఛాంపియన్‌షిప్ పోటీలు సెప్టెంబరు రెండవ వారంలో ప్రదేశ్ సంఘం కొండలో జరుగుతాయని సంఘం కార్యదర్శి ప్రకటిస్తున్నారు ఈ పోటీలో పాల్గొనవారు ఈత్రోబరు రెండవ వారంలో బొంబాయిలో జరిగే జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొంటారు

ఈ పోటీల్లో స్త్రీ పురుషులిరువురు పాల్గొనవచ్చును దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది సెప్టెంబరు 8 వ తేదీ పోటీలో పాల్గొనే జూనియర్ వయస్సు 16 ఏళ్ళలోపల ఉండాలి ఎమ్మెల్యేలిచ్చిన ఈతదూరాల్లో 25 రోజల పాటు శిక్షణా శిబిరానికి హాజరుకావాలి పోటీ చేయదలచిన స్త్రీలు దరఖాస్తు ఫారములను శ్రీమతి అనీఫలిమా, కె. కృష్ణ, ఆంధ్రప్రదేశ్ స్త్రీల ఈత సంఘం, పేరిట ఎంపాలు పంపితే వ్యక్తులకు దరఖాస్తు రుసుం రు 5, క్లబ్‌లకు రు 25.

మద్రాసు వార్తలు

లక్ష్మి వెంకయ్యమ్మారావు కాలధర్మం

మీర్జాపూర్ రాణి ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపక అధ్యక్షురాలు

మదరాసు, ఆగస్టు 19: ఆంధ్ర మహిళా సభ వ్యవస్థాపక అధ్యక్షురాలైన మీర్జాపూర్ రాణి శ్రీమతి లక్ష్మీ వెంకయ్యమ్మారావు నిన్న రాత్రి మంగళాకులో హడోస్ రోడ్డులోని తమ కుమారుని గృహంలో దివంగతురాలైనారు, కీర్తిశేషురాలి గౌరవార్థం, మదరాస్, హైదరాబాద్ నగరాల్లోని ఆంధ్ర మహిళాసభ విద్యాపాలలోనున్న వివిధ సంస్థలు నేడు మౌనం వేసుకుదమన్నట్లు సభ కార్యదర్శి తెలియజేశారు

శ్రీమతి రాణి లక్ష్మీ వెంకయ్యమ్మారావు, ఆంధ్ర మహిళాసభకు యావజ్జీవ అధ్యక్షురాలుగా వ్యవహరించారు, సభకు ఆమె ప్రథమ దాతగా రు 17 వేలు విరాళమిచ్చియున్నారు సభ ఉత్సవాలకిచ్చిటికీ ఆమె ఎంతో శ్రద్ధగా హాజరయ్యేవారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యిటీవల ప్రారంభోత్సవం జరిపిఉన్న సర్వుల వసతిగృహం ప్రారంభోత్సవం, ఆమె హాజరైన 'సభ' ఉత్సవాలలో జరుపబడి

మీర్జాపూర్ రాణి వయస్సు 66 సంవత్సరాలు ఆమెకు యిద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు ఉన్నారు

అత్యవసర పరిస్థితి: అన్నాదురై విమర్శ

మదరాస్, ఆగస్టు 19 నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం నేడు ప్రతిపాదించనున్న విశ్వాసరాహిత్య తీర్మానం కాంగ్రెస్ పార్టీని అధికారంనుంచి తొలగించదనీ, ప్రభుత్వంయొక్క లోపాలేమిటో చర్చించేందుకు పార్లమెంటుకు ఒక అవకాశాన్ని మాత్రం యిస్తుందనీ ద్రవిడమున్నేట్రకజగంవాయకుడు శ్రీ సి. యన్ అన్నాదురై తెలియజేశారు పై దండయాత్రమాలంగా విర్చిన ప్రస్తుత అత్యవసరపరిస్థితి అధికార, పక్షానికి ప్రతిపక్షానికి రెంటికీ ఒకటేనని అన్నారకాల కానవాలచేయటానికి కతిపయమైన పనులు జరుపవలసిన అవసరం అనుకూలించిన కాంగ్రెసును పనిచేయించటానికి, ప్రభుత్వం యీ అత్యవసరపరిస్థితిని ఉపయోగించి విర్చియించివచ్చు కనిపిస్తుందనీ ఆయన చెప్పారు

ఇంటికప్పు కూలి 7 గురికి గాయాలు

మద్రాస్, ఆగస్టు 16 పెరంబూర్ జారక్సు ప్రాంతములో ఒక ఇంటికప్పుకూలి పడుగురు గాయపడ్డారు అందులో ఒకరు దరిమిల్లా మరణించారు

గాయపడిన వారు అన్నామలై (35) వరదరాజులు నాయుడు (35) గోపాల్ (30) పెరుమాళ్ (20) పళ్లియమ్మాల్ (45) కన్నియమ్మాల్ (కన్నియమ్మాల్ అస్పత్రికి చేరుమ్మా వుండగా మరణించింది), ఇంటి యజమాని కుమారుడు శ్రీ దేవరాజన్ కార్పరేషన్ కమిషనర్ సమక్షమున జరిగిన చోటును గాయపడి అస్పత్రిలో వున్నవారిని చూచారు

పాఠశాల ప్రవేశాలు: ప్రధాన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు

మదరాస్, అర్థిక విద్యాశాఖ మంత్రి శ్రీ యం భక్తవత్సలం, పాఠశాలకు, ఏ యే తరగతులకు ప్రవేశాలనుగురించి యీ 16 వ కానవసరిలో ఒక ప్రకటన చేస్తూ, ఉన్నత పాఠశాలల్లో వసతిలేదనే కారణంగా ప్రవేశాలను నిరాకరించరాదని ప్రధానోపాధ్యాయులకు ఉత్తరు లు జారీచేయటం జరిగిందన్నారు. అనుమతించదగిన సంఖ్యను మించి విద్యార్థులను చేర్చుకొని, తరువాత అధికారుల ఆమోదాన్ని పొందటానికి పాఠశాలల అధిపతులను అనుమతించి ఉన్నామన్నారు.

బాలబాలికల విద్య: రాజాజీ హితవు

మదరాస్, ఆగస్టు 18, ఒక జాతియొక్క సంపదకు దాని శాస్త్ర సాధన సంపత్తి, తరువు [illegible]

ఆకాశవాణి

[ఇంటింటా వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, ఆగస్టు 21

హైదరాబాద్ (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 మ ప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని పురందరదాసు కీర్తనలు 6-55 మాక్తిముక్తావళి 7-15 నిరాసు సంగీతం 7-20 ఈ మానవపాట 7-25 వయోలిన్ లియ విద్వాంసులు 7-45 సుబ్బ సంగీత్ 8-15 దేశభక్తి పాటలు 8-30 అయలక్ష్మి సంతానం 9-00 ప్రసార సమాప్తి

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు సమగ్రమయిన ప్రసారం 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం ప్రసారము 1-30 రమణారావుగారి వారంగి 1-40 హిం వా 2-00 బి వరి 2-10 ఉ. వా 2-20 బి వరి 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రసారము 6-05 ప్రాం వా 6-15 వస్త్రతాంతం 6-20 కన్నడ కోలాటం 7-15 ఆదాన్ ప్రదాన్ వంకటనాథ్ గణేశ్‌జీ ప్రసారం 7-30 బి వరి 8-00 నాటిక (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 బి వరం వరకు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ వా 9-30 (న్యూఢిల్లీనుండి రిలే) 9-45 హార్మోనియం 9-45 వలాన్సర్‌కే కృతజ్ఞతా పేజీ విన్నా దిగంబర్ వర్మంతో ప్రత్యేక కార్యక్రమం 10-35 వలాన్సర్‌కే స్వర్ణతేజ 11-30 ప్రసార సమాప్తి, జనగణమన

హైదరాబాద్ (బి)

(89 42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరి 7-45 ప్రసార సమాప్తి

(49 02 మీటర్లు)

8-00 ఎ వరి 9-0 ప్రసార సమాప్తి

(42 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరి 12-10 జయలక్ష్మి సంతానం 12-30 ఎ వరి 2-00 నాతావరణ మానవ, వయోలిన్ : బి ఎం విద్వాంసుడు 2-30 ప్రసార సమాప్తి.

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరి 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం వెన్నెలతగ్గ వార్తలు 7-30 జయలక్ష్మి సంతానం 8-00 వరి 9-15 భారత దేశం చైనాభారతం 9-25 నిరాసు సంగీతం 9-30 ఎ వరి 9-45 సంగీతామృతం ఎస్ బాలచందర్ వీణ 10-15 ఎ వరి 11-00 ప్రసారసమాప్తి జనగణమన

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార వివరాలు 6-45 భక్తిరంజని: (హైదరాబాద్‌నుండి రిలే) 6-55 మాక్తిముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 మంగళధారమన్ కుంతలాదేవి 8-15 హైదరాబాద్ వరి 8-30 హైదరాబాద్ వరి 9-00 ప్రసారసమాప్తి

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండిరిలే) 12-10 భారతదేశం చైనాభారతం రూపకం 12-20 గానమధ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజము (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 ఫిల్మ్‌గీతం 1-40 హిం వా 2-00 వాతావరణ మానవ, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రసారములు 6-05 ప్రాం వా 6-20 గ్రామస్థుల కార్యక్రమం ప్రతిభగేయం పనుపు పర్వక సాహిత్యాలు ప్రవంగం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 రబుదుంబి సంగీతరూపకం 8-00 వాటిక (మద్రాసునుండి రిలే) 8-30 (ఢిల్లీ నుండి) రిలే) 8-40 వాద్యబృందము 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం: చైనా భూతం 9-25 మలేమాం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 లలితసంగీతం 10-00 సంగీతరావు శకుంతలారావు 10-35 ప్రసార సమాప్తి, జనగణమన

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రొడలగల్ 7-00 ఆరుల్‌వాక్కు 7-05 వాద్యసంగీతం 7-10 నేటికార్యక్రమ వివరణ (తమిళం) 7-15 ఉ వా 7-30 రామ్నాడ్ కృష్ణన్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెణ్ణోలగం స్త్రీలకు (తిరువనంతపురం నుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం వా 1-50 వాతావరణ మానవ గీతమంజరి 2-00 ఉ వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 మంగళం రామమూర్తి 6-05 ప్రాంతీయ కొయిదిగల్ 6-15 కొయిది జరిపిన్నగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 7-15 ఉ వా 7-30 కొయిది అరంగం 7-45 వాటిక (తిరుచి నుండి రిలే) 9-00 టి ఎస్ పళ్లికన్ 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-45 వాద్య సంగీతం 9-00 మధురై ఎస్ సైద్య వాదన్ 9-30 మెల్లిశై పాడల్‌గల్ 9-45 పి కె మధురై నాథస్వరం 10-30 వాతావరణ మానవ, ప్రసారసమాప్తి, జనగణమన

మద్రాస్ (బి)

(211 3, 60 98 మీ)

ఉ॥ 6-45 ఎ వరి 7-15 వాద్యగోష్ఠి 7-30 మణిత్రితువాడు 7-45 మెల్లిశై 8-15 ప్రసార సమాప్తి

(211 3, 41 90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరి 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 ఎ వరి 2-40 ప్రసార సమాప్తి

(211 3, 60 98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరి 6-20 వాతావరణ మానవ, స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 నల్ల కుటుంబం నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 మదురై ఎస్ సైద్య వాదన్ 7-45 పుస్తక పరిచయం 8-00 పెల్లిచూపులు 8-30 మంగళం రామమూర్తి 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం—చైనాభారతం 9 30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 (ఢిల్లీ నుండి రిలే) 10-00 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

కళింగపట్నం నుండి శ్రీకాకుళంకు రైలుమార్గం

పురపాలక సంఘం కోర్కెను ప్రభుత్వం పరిశీలిస్తుందని గవర్నర్ హామీ

(స్వకీయ విలేకరి) శ్రీకాకుళం, ఆగస్టు 19:

కళింగపట్నంనుండి శ్రీకాకుళం రైలుమార్గం నిర్మించాలన్న కోరికను ప్రభుత్వము సానుభూతితో పరిశీలిస్తుందని గవర్నర్, జనరల్ శ్రీ నగేష్ హామీ యిచ్చారు.

గత మంగళవారం స్థానిక కళాశాలలో గవర్నర్కు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. రామారావు శిరసన్మానపత్రాన్ని సమర్పించారు, కళింగపట్నంనుండి శ్రీకాకుళానికి రైలుమార్గం, శ్రీకాకుళం పట్టణం గుండా రోడ్డు నిర్మించాలని కోరారు గవర్నర్ శ్రీ నగేష్ పౌరసన్మాన పత్రానికి సమాధాన మిస్తూ పై హామీ ఇచ్చారు దేశాన్ని ఒక్క పైనికంగానే గాక, అన్నివిధాలా పటిష్ఠం చేసుకోవాలన్నారు

అంతకుముందు కైత్స్ స్టేషన్‌లో పోలీసు మూపరింటెండెంటు, శ్రీ బి. నారాయణమూర్తి (ఎం ఎల్ సి), బి రాజగోపాలరావు (ఎం పి) తదితరులు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

అంతకు ముందురోజు గవర్నర్ ఆనంద నిలయం అనాథ శిశు సంరక్షణాలయాన్ని సందర్శించి, శ్రీ బి వరయ్య అప్పిచ్చిన దుస్తులను పంచిపెట్టారు. సర్వీసుగిల్డు కార్యదర్శి శ్రీ బి ఎస్ శాస్త్రి 'ఆనంద నిలయం' కృషిని గవర్నర్‌కు వివరించారు.

ఆ తర్వాత గవర్నర్ జిల్లా భారత బాలభటుల కైత్స ప్రదర్శనను సందర్శించి, లేడీ బాడెన్ పవెల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు దరి మిలా వ్యాయామాదుల సంఘంవారికి గవర్నర్ వ్యాయామ పోటీలతో పరవాడ్డు సమస్యను వివరించారు అన్ని వసతులతోకూడిన, వ్యాయామాదులగల జిల్లాకు త్వరవిరిగా అనవసరమని గవర్నర్ అన్నారు

గత బుధవారంనాడు ఆముదాలవలస పంచాయతీ సమితివారి స్వాగతోత్సవానికి సమాధాన మిస్తూ, సరిపడ్డున పై నా ప్రమాదాన్ని ఎదుర్కొ దేశము అంద రూ ఆదరణతో పనిచేయాలని అత్యవసర పరిస్థితి దృష్టితో ప్రతిఒక్కరూ తమవిధి నిర్వహించాలని గవర్నర్ ఉద్బోధించారు దేశరక్షణ నిధికి రు 25 లు పరిరించినందుకు ఆమదాలవలస పంచాయతీ సమితిని ఆయన అభినందించారు వ్యవసాయము, పశుపోషణ విషయంలో సమితిసాధించిన అభివృద్ధిని కొనియాడారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సత్వర పరిశీలన జరిపి, తన అభిప్రాయాన్ని తెలియజేస్తానని తెలిపారు దేశకతో

బొంబాయి సమ్మెపై ఫలితం లేని చర్చలు

ముందు సమ్మెను ఉపసంహరించాలని ముఖ్యమంత్రి కన్నంవార్ పరతు

బొంబాయి, ఆగస్టు 18

ఇప్పటికి 7 రోజులుగా జరుగుతున్న సమ్మెను నివారించడానికి మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, ఆయనమంత్రులు కలిసి సోషలిస్టునాయకుడు శ్రీ రాజనారాయణసింగ్ ఆయన అనుచరులతో నేటి సాయంత్రం దాదాపు గీ గంటలపాటు ఫలితం కన్పించని మంతనాలు సాగించారు.

తిరిగి వీరు ఈ విషయమై మంతనాలు జరిపేటి, ఆరవదిరోజూ తెలియకుండా వుంది ఈ మంతనాలు ముగిసినతర్వాత ముఖ్యమంత్రి ఇంటిముందు వెలువడిన ఒక ప్రకటనలో ఈ సమ్మెను గురించి ముఖ్యమంత్రి కన్నవార్ అభిప్రాయమేమో స్పష్టంగా అభివ్యక్తం చేయబడింది. "ముందు సమ్మెను ఉపసంహరించాలి. తర్వాత జరగవలసిన వ్యవహారాన్ని కూడా సమ్మెకాయకులు నాకు వదిలివెయ్యాలి అప్పుడు నేను ఈ వ్యవహారాన్నిగూర్చి ఎంత సానుభూతితో ఆలోచించాలో అంత సానుభూతితో ఆలోచిస్తాను" అని ఆయన అన్నట్లు ఈ ప్రకటన తెలియజేస్తున్నది

అప్పుడు జరిగిన ఈ మంతనాలకోసం సోషలిస్టు నాయకుడు శ్రీ రాజనారాయణసింగ్ విశ్వ ఢిల్లీనుంచి ఇచటకువచ్చారు ముఖ్యమంత్రి మొదలైనవారితో చర్చలకు దిగకముందు ఆయన కైలకునెళ్లి అక్కడ శ్రీ కుదుబిమాయీను కలుసుకున్నారు మళ్ళీను త్రితో శ్రీ సింగ్ జరిపిన చర్చలలో రాష్ట్ర అంతరంగిక శాఖామంత్రి శ్రీ పి. కె సావంత్, కార్మికమంత్రి శ్రీ ఎం. ఎం. మాగోలుగూడా పాల్గొన్నారు

మంతనాల అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కార్మికులయొక్క పదు కనీసపు కోర్కెలు ఆధారంగా ఈ వ్యవహారం పరిష్కారం కావాలని తాను కోరినట్లు తెలియజేశారు ఈ కోరిలో తాత్కాలికంగా కనీసవుత్పత్తిని పెంచడం అనే అంశంగూడా వుంది

"ముఖ్యమంత్రి ఈ కోరికలనుగూర్చి ఆలోచించడానికి వెముఖ్యాన్ని ప్రకటించారు. ముందు సమ్మెను ఉపసంహరించాలని, తర్వాత అన్ని విషయాలను తనకు వదలాలని కోరారు" అని శ్రీ సింగ్ చెప్పారు

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వైఖరేగాక, రాష్ట్రప్రభుత్వం వైఖరిగూడా కక్షియకారిగాలేదని శ్రీ సింగ్ అన్నారు

సమ్మెవల్ల కొత్త పరిస్థితులు

ఇది ఇట్లావుండగా ఈ సమ్మెవల్ల ట్రేడ్‌యూనియన్ వ్యవహారంలో కొత్త కొత్త మార్పులు వస్తున్నాయి సోషలిస్టు పార్టీవారి హిందూమజ్దూర్ పంచాయత్ ప్రజాసోషలిస్టుల హిందూమజ్దూర్ సభలో కొంతభాగము కలిసిపోయే అవకాశం ఈ సమ్మెవల్ల కల్గుతున్నది హిందూమజ్దూర్ సభలో ప్రముఖవాది వరా వీటెంగ శ్రీ కులకర్ణి ఉద్యోగుల వేతనాల్పు చేస్తున్నారు ఇందు కు ప్రత్యేకమైనతాత్పర్యం అంగీకరించడంలేదు ప్రజాసోషలిస్టువాది హిందూమజ్దూర్ సభలో ఈ పక్షానికి శ్రీ శాంతిపటేల్ నాయకులు

ఇప్పుడు ఇటు సోషలిస్టు కార్మికసంఘాలకు, సి ఎస్ పి కార్మికసంఘాలలోని ఉగ్రభావి వర్గాలకు సన్నిహితత్వాన్ని తెచ్చిపెట్టడానికి అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌వారు ఈ సమ్మెను బలపరచడంగూడా ఒకకారణంగా పరిణమిస్తున్నది సోషలిస్టులకు, ప్రజాసోషలిస్టు అతివాదులకు, ప్రజాసోషలిస్టు మితవాదులకు మధ్యనిభేదాలను ఎక్కువ చేయడానికిగూడా ఇది కారణం అవుతున్నది కమ్యూనిస్టులు ఈ సమ్మెను బలపరచడం మూలంగా ప్రజాసోషలిస్టు మితవాదులు, ఈ సమ్మె కమ్యూనిస్టులవాయకత్వంలో! పోవస్తు వని భయపడుతున్నారు

హైదరాబాదు, నాగపూరు, కాన్పూరు మొదలైనచోట్ల శ్రీ కులకర్ణి వర్గీయులు పాలామందివున్నారు వారు ఇప్పుడు ఉమ నాయకునితో నిత్యం సంబంధం పెట్టుకొని వ్యవహరిస్తున్నారు

చవన్ మధ్యవర్తిత్వానికి అనుకూలత

అయితే ఇప్పుడు ఈ సమ్మెమీద వున్న వారిలో ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చేసుకుందామనుకునే వాళ్లు గూడా వున్నారు పోషలిస్టునాయకుడు శ్రీ లిమాయీ గూడా ఇట్టి పైఖరిగలవారేనని తెలుస్తున్నది కేంద్రప్రభుత్వం తరఫున శ్రీ చవన్ ఈ వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఈ వర్గం అందుకు సమ్మతించవచ్చునని గూడా తెలుస్తున్నది

ప్రెస్‌కౌన్సిల్ బిల్లు ఉపసంహారం

కేంద్ర సమాచారమంత్రి గోపాలరెడ్డి వెల్లడి

దేరాదూన్, ఆగస్టు 18 ప్రెస్‌కౌన్సిల్ ఏర్పాటుకై ఉద్దేశించిన బిల్లును కొన్నిపాక్షిక తీక్షణాభిప్రాయాల్ల పార మెంటు ఆజెండామీద ఉపసంహరిస్తున్నట్లు కేంద్ర సమాచార, రేడియోమంత్రి వేణుగోపాలరెడ్డి నేడిక్కడ వెల్లడించారు

ఈ కౌన్సిల్లు క్రమమే ఏర్పాటుచేయడానికి మార్గాంతరాలు పరిశీలించి ఇప్పుడు ఆలోచిస్తున్నదనీ, అనుభవమున్నవారైన పత్రికా రచయితలయొక్కా, ఇతరులయొక్కా అభిప్రాయాలను తాను తెలుసుకొంటూనేకూడా మంత్రి స్థానిక ప్రెస్‌క్లబ్బువారి సభలో మాట్లాడుతూ తెలిపారు

దేశభాషా పత్రికలకు ప్రాతినిధ్యం కలుగుటకు ప్రభుత్వ విధానమనీ, చిన్నపత్రికలకు ముఖ్యంగా జిల్లాపత్రికలకు ప్రభుత్వం ప్రకటనలు విరివిగా ఇవ్వబడతాయనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

47 మంది అరెస్టు

అహ్మదాబాదు, ఆగస్టు 17 నేడిచట షాహ్‌పూర్ ప్రాంతంలో రెండువర్గాలవారు పరస్పరం రాళ్లు తలపడిన సందర్భంలో పోలీసులు 47 మందిని అరెస్టు చేశారు

ఉభయవర్గాలవారు స్వేచ్ఛగా పోడా సీసీలను, రాళ్ళను మరకత్తాన్నారు సుమారు 50 మందికి స్వల్ప గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది

పాత విరోధం కారణంగా ఈ సంఘర్షణ జరిగినట్టు భావిస్తున్నారు.

పోలీసులు ఆ ప్రాంతంలో కావలి ఉన్నారు పరిస్థితి యథాస్థితికి వచ్చినట్టు వారు తెల్పారు.

లోక్‌సభ సభాపతి హుకుంసింగ్ (తలపాగతో ఉన్నవారు)నాయకత్వాన పార్లమెంటుసభ్యులు ఈమధ్యను అమెరికాలో పర్యటిస్తూ హాలీవుడ్‌లోని మెట్రోగోల్డ్‌విన్ మేయరు స్టూడియోను సందర్శించారు అప్పుడు తీసిన ఈ చిత్రంలో పరువగా శ్రీ ఆర్ కె ఒడిల్కార్, మిస్ ఎల్గా ఆండర్సన్ మిస్ మైకేల్ మెర్సిస్ (నటీమణులు) శ్రీ హుకుంసింగ్, శ్రీ డి సి శర్మ ఉన్నారు యు పి ఐ]

దక్షిణానికి ఉక్కు కర్మాగారం: పరిశోధన సమితి సిఫారసు

తృతీయ ప్రణాళికలో విలంబనలవల్ల చతుర్థ ప్రణాళిక దెబ్బతినరాదని హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 18

నానాటికి పెరుగుతున్న ఆంధ్ర, మద్రాసు, మైసూర్, కేరళ అవసరాలు తీర్చేందుకై దక్షిణభారతంలో పలువిధములైన వసతులుకల ఉక్కు కర్మాగారం నెలకొల్పడం ఎంతయినా అవసరమని ప్రయోగాత్మక ఆర్థిక పరిశోధక జాతీయసమితి నేడు విశదంచేసింది

ఉక్కు అవసరాలపై సమితి తిరిగి అంచనాలువేసి ఒక వివేదిక తయారు చేసింది

దక్షిణ భారతానికి శుద్ధ ఉక్కు 1965-66 లో 11,70,000 టన్నులు 1970-71 లో 24 లక్షల టన్నులు అవసరమై వుంటుందని పైచెప్పి అంచనా వేసింది అంటే మొత్తం దేశానికి అవసరమైన కోటాలో 1965-66 లో నూటికి 17 వంతులు, 1970-71 లో 20 వంతులు దక్షిణ భారతానికి అవసరమై వుంటుంది

చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతానికి మొత్తం దేశానికి సరుకుల తయారీ 135 94 000 టన్నులు ఉక్కు, 182,87,000 టన్నుల దిమ్మ ఉక్కు అవసరమై వుంటుంది

1965-66 సంవత్సరానికి 69,02,000 టన్నుల సరుకు ఇనుము 97,35,000 టన్నులు దిమ్మ ఇనుము దేశానికి అవసరమై వుంటుందని అంచనా వేశారు

ఉక్కుకాక కోర్కెకై తయారు చెయ్యబడిన ఈ అంచనాలను ఉక్కు ఉత్పత్తిసాధన సంఘం ఇటీవల పరిశీలించింది సమితి అభిప్రాయానికి అది ధ్రువపరచినట్టుకూడా తెలుస్తున్నది

67 లక్షల టన్నుల శుద్ధి ఉక్కు కాని 90 లక్షల టన్నుల దిమ్మ ఉక్కు కాని చతుర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఉత్పత్తి చెయ్యడానికి తక్షణమే చర్య తీసుకోవాలని జాతీయ సమితి సిఫారసు చేసింది 1970-71 కి తరవాత కాగల 135 94 000 టన్నుల ఉత్పత్తి అయ్యేందుకు ముందు పైచర్య తీసుకోవాలని సమితి సూచనచేసింది

విడి బోర్డుకు సిఫారసు

లిటిక్ ఇనుము, ఉక్కు బోర్డు అంటిది కాని, అమెరికా ఇనుము, ఉక్కు సంస్థ వంటిదే కాని భారత్‌కు "ఇనుము, ఉక్కు బోర్డు" పేరిట విడి సంస్థ ఏర్పాటు చెయ్యాలని జాతీయ సమితి సిఫారసు చేసింది.

సమితి డైరక్టర్ డాక్టర్ పి ఎస్ లోకనాథన్ తమ వివేదికపై పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తృతీయ, చతుర్థ పంచవర్ష ప్రణాళికలో వేర్వేరు రంగాలకు అవసరమైన ఉక్కును దృష్టిలో పెట్టుకొని అంచనాలు తయారు చేశామన్నారు అంచేత 1965-66 లక్ష్యాలను తగ్గిస్తే వేర్వేరు రకాల ఉక్కు దిమ్మలు దుకూడా తగ్గి అంచనాలు దెబ్బతినే ప్రమాదం వుందన్నారు

డాక్టర్ లోకనాథన్ ఇంకా ఇలా పేర్కొన్నారు

"తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో కొన్ని పరిశ్రమలలో ఉత్పత్తి లక్ష్యాలు కొంత తగ్గినవి మిగిలిన మూడు సంవత్సరాలలో అయినా ఈ కొరత భర్తీ చెయ్యబడగలదని ఆశిస్తున్నాము అంతేకాక తృతీయ ప్రణాళికలో లక్ష్యాలు సాధించబడని కారణంగా చతుర్థ ప్రణాళిక ప్రమాణాలు తగ్గించవలసి రావచ్చు కూడా ఉపకరిస్తున్నాము

కార్బను తక్కువగా వున్న "మెత్తటి ఉక్కు"లో కొంత కోటా ఎగుమతి చెయ్యాలని ఉద్దేశించాము. 1965-66 లో 20 వేల టన్నులు, చతుర్థ ప్రణాళికాంతానికి 15 లక్షల టన్నులు ఎగుమతి చెయ్యాలని ఉద్దేశించాము

'పశ్చిమ ఆసియా, తూర్పు ఆసియా రాజ్యాలలో ఈ తరగతి ఉక్కు అవసరమై వున్నది అయా దేశాలలో మార్కెట్ స్థితి గతులను పరిశీలించడం మంచిది"

రూర్కేలా కర్మాగారం అభివృద్ధి

ఉక్కు ఉత్పత్తి వృద్ధికిగాను రూర్కేలా కర్మాగారాన్ని యింకా వృద్ధి పరచవలసిందని, బొకారో కర్మాగారంలో కూడా మార్పులు చెయ్యవలసిందని జాతీయ సమితి సూచించింది దక్షిణభారతంలో, లేదా నెల్లూరు మండలంలో దాదాపు 20 లక్షల టన్నుల "మెత్తటి" ఉక్కు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని సూచించింది

గోవాలో కర్మాగారం

జాతీయ సమితిలోని మరికొన్ని ముఖ్యాంశాలివి

'దక్షిణభారతంలో ఇంజినీరింగ్ పరిశ్రమలు వృద్ధిచెందినవి ఎనుక, పదుపాయాలుగల ఉక్కుకర్మాగారాన్ని దక్షిణప్రాంతంలో నెలకొల్పడం ఎంతైనా అవసరమై వున్నది

కాగా ఎగుమతి అవకాశాల దృష్ట్యా గోవాలో కూడా ఉక్కుకర్మాగారం నెలకొల్పడం అక్షమణీయం

ఇనుపఖనులు, కిడ్నీలు మున్నగునవి నిర్మాణ కార్యక్రమాలలో వినియోగానికై ప్రతి రాష్ట్రంలోను అవసరమై వున్న వి అంచేత రీరోలింగ్ పరిశ్రమలను స్వాయత్తంగా నెలకొల్పాలి

కొన్నిరకాల మెత్తటి ఉక్కు, దుక్కఇనుము మిశ్రమ ఉక్కు దిగుమతి పరిమితం 100 కోట్ల రూపాయలమేరకు విదేశీమారకద్రవ్యం వల్లేకించాలి

తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో అభివృద్ధికార్యక్రమాలలో విలంబ జరిగినందువల్ల పైకాలపన్నులు 1965-66లో తగ్గుతుంది

భొంగ్రీలకు వనికివచ్చే దుక్కఇనుము మిశ్రమ ఉక్కు దిగుమతి పరిమితి కావడానికి "అ తర్జాతీయ అభివృద్ధి అమెరికన్ సంస్థ" డైరక్టరు శ్రీ డేవిడ్‌బేల్ నాగ్పూరు సందర్శనం చేసినప్పుడు చెప్పారు బొకారో కర్మాగారం స్థానంలో అమెరికా సాయపడకుండా అడ్డుపడే అధికారం ఈ సంఘానికి కలదని వెల్లడించారు క్రమతత్త ఆర్థిక సంవత్సరానికి ఆమోదింపబడిన విదేశీ మోయంలో భారత్‌కు 40 కోట్ల డాలర్లు ఋణాలుగా ఇచ్చే పక్షాన వున్నప్పటికీ బొకారోకు ఇచ్చే పక్షాన వున్నప్పటికీ బొకారోకు ఏమీ కేటాయించలేదన్నారు

బొకారోపై వచ్చే ఏడు పునఃపరిశీలన

—మోర్గన్ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 18

బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు 51 కోట్ల 20 లక్షల డాలర్ల ఋణం ఇవ్వాలని భారత్ చేసిన అభ్యర్థన వచ్చేఏడాది మళ్ళీ పరిశీలనకు రాగలదని ప్రజాప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షులు శ్రీ థామస్ మోర్గన్ నేడు 'టెలివిజన్ గోష్ఠిలో తెలిపారు

170 కోట్ల డాలర్లు ఖర్చుకాగల ఈ కర్మాగారానికి విదేయిన ఋణం ఇవ్వడానికి విశ్వసించేముందు వచ్చే మార్చి-ఏప్రిల్‌లో ఈ సంఘం ఎదుట హాజరు కావడానికి "అ తర్జాతీయ అభివృద్ధి అమెరికన్ సంస్థ" డైరక్టరు శ్రీ డేవిడ్‌బేల్ నాగ్పూరు సందర్శనం చేసినప్పుడు చెప్పారు బొకారో కర్మాగారం స్థానంలో అమెరికా సాయపడకుండా అడ్డుపడే అధికారం ఈ సంఘానికి కలదని వెల్లడించారు క్రమతత్త ఆర్థిక సంవత్సరానికి ఆమోదింపబడిన విదేశీ మోయంలో భారత్‌కు 40 కోట్ల డాలర్లు ఋణాలుగా ఇచ్చే పక్షాన వున్నప్పటికీ బొకారోకు ఇచ్చే పక్షాన వున్నప్పటికీ బొకారోకు ఏమీ కేటాయించలేదన్నారు

మాత్రమే ఉత్పత్తిచేసేందుకు విడిగా ఒక కర్మాగారాన్ని నెలకొల్పడం కూడా అవసరం అందులో 5 లక్షల టన్నుల ఉత్పత్తి జరగాలి

రాష్ట్రానికి ఉక్కు వినియోగాన్ని లెక్కలోకి తీసుకొంటే పశ్చిమబెంగాల్ అగ్రస్థానం వహిస్తుంది

దేశం మొత్తం వినియోగించే కోటాలో నూటికి 20 6 వంతులు దీనికి కావాలి మహారాష్ట్రి 18 2 వంతులు బీహార్ 10 4 వంతులు, మద్రాసు 8 వంతులు ఉపయోగించుకొంటున్నవి

"మండలివారీ చూసుకొంటే దక్షిణ మండలం నాటా నూటికి 17 వంతులయింది మహారాష్ట్రి, గుజరాత్‌లు కలసి ఎక్కువ మండలం 21 7 వంతులు, కేంద్ర మండలమైన మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లు 10 8 వంతులు పంజాబ్ రాజస్థాన్, కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలతోకూడిన ఉత్తర మండలం 9 4 వంతులు వాడుకొంటూవుంటే ఉక్కు తూర్పు మండలమే 39 1 వంతులు వినియోగించుకొంటున్నది

చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతాని అవసరమైన అదనపు ఉత్పత్తి వివరాలివి

పిగ్ ఐరన్-12 లక్షల టన్నులు, నిర్మాణ కార్యక్రమాలకు—5,75,000 టన్నులు రైలు పట్టాలు, ఫిష్ ప్లేటులు—73 300 టన్నులు, ప్లేటులు—14,100 టన్నులు, చక్రాలు, టైర్లు, వీల్స్—46 500 టన్నులు; తీగలు—4 00 400 టన్నులు, పైపులు—13 70,000 టన్నులు, రేకలు—27 75 000 టన్నులు, టిన్ ప్లేటులు—2,00 000 టన్నులు మిశ్రమఉక్కు—5,87,700 టన్నులు భొంగ్రీలకు వనికివచ్చే దుక్కఇనుము—1 18 20 000 టన్నులు, ఫెర్రో అల్యాయిస్—2,21,450 టన్నులు.

ప్రజల 'ఆలోచనా స్థాయిలో' లోపం

ప్రజాస్వామ్యాభివృద్ధికి హానికరమని ప్రధానమంత్రి పరితాపం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దేశంలో దరహంమీద ఆలోచనాస్థాయి చాలా హీనంగా వున్నదనీ, అది తమకు బాధకలిగిస్తున్నదనీ ప్రధానమంత్రి నెహ్రూ అన్నారు

లాలాజపతిరాయ్ శతాబ్ది ఉత్సవసంఘం సమావేశానికి అధ్యక్షత వహించి శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లాఅన్నారు మనదేశం ఒక మహాపోరాటం సాగించి, విజయం సంపాదించింది మరికల్లాంటి వ్యక్తుల్ని కొందర్ని తయారుచేసింది అయినా దరహంమీద ఆలోచనాస్థాయి చాలా అల్పంగానే వుంటున్నది మనలో చాలామంది వూరికే పాతనినాదాలనూ, పాత భావాలనూ, వాటి అర్థంగూడా గ్రహించకుండా పలికేస్తూ వుంటారు ప్రజల ఆలోచనాస్థాయి పెరగకపోతే ప్రజాస్వామ్య సామాజిక వ్యవస్థ చక్కగా ప్రవర్తిల్లటం సాధ్యంకాదు

లాలాజపతిరాయ్ శతజయంతి ఉత్సవాలు జరిపేటప్పుడు ఆయనను వూరికే పొగిడినంతమాత్రాన ప్రయోజనం ఏమీవుండదు ఆయన ఏయే ఆశయాలకోసం జీవితం ధారపోశారో ఆ ఆశయాలను సాధించటానికి ఉపకరించే నిర్మాణాత్మక కార్యక్రమాలను నిర్ణయించుకొని, వాటిని అమలులోపెట్టాలి

మనదేశంలో సామాజిక సమస్యలగురించి, ముఖ్యంగా స్త్రీలకు, కార్మికులకు సంబంధించిన సమస్యలగురించి ఆలోచించిన అదివురుకు లలో లాలాజపతిరాయ్ ఒకరు కాబట్టి, ఈ సంఘం మేకొనే కార్యక్రమాలలో సామాజిక విషయాలు వుండటం అవసరం

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ఈ దిగువ దిమర్శలుగూడా చేశారు: మనదేశంలో పుస్తకాల ప్రచురణ చాలా మెరుకబడివుంది ఒకటోరకం పుస్తకాలు రాసటమే లేదు ఏ ఒక్కవారంలోనైనా సరే ఏ ఇతర దేశంలోనైనా ప్రచురణ అయినవాటినీ, మనదేశంలో ప్రచురణ అయినవాటిని పోల్చిచూస్తే తేడా ఎంతవుందో తెలుస్తుంది.

మనదేశంలో ప్రచార ప్రకటనల స్థాయి కూడా చాలా తక్కువస్థితిలో వుంది. ప్రజలలో ఆలోచనను పురికొల్పే ప్రచురణం ఏమీ వాటిలో కనిపించడం లేదు డాబుసరి మాత్రమే కనపడుతుంది

మీడియా చిత్రాల విషయంలోకూడా మనం చాలా వెనుకబడివున్నాము మనం ప్రచురించే జీవితచరిత్రలు వాస్తవికంగానూ వుండవు, వదవాలంటే కుటాపాలూ పుట్టించవు ఒక్కొక్కరివి గురించి వ్రాసేచరిత్రలు వ్యక్తిలో మానవత్వమేలేదాఅని అనిపించేటంత పొగడ్తలుగావున్న సందర్భాలుకూడా వున్నాయి

గొప్పవారి శిలావిగ్రహాలు వెంకట్టడం ఒకటి. ఈ విగ్రహాలను చూస్తుంటే ఒక్కొక్కప్పుడు చాలా అసహ్యంవేస్తుంది అందులో అసలు మనిషి పోలికేవుండదు విగ్రహాల వెంకట్టే ఉద్దేశ్యాన్నే పోతపోసేవారు ఉద్ధరిస్తుంది లాలాజపతిరాయ్‌విగ్రహం ఏర్పాటు చేయాలంటున్నారు అందుకు మంచి వాయాచిత్రం సంపాదించి, చక్కనివిగ్రహం చేయించండి అంతేగాని బజార్లో ఏతెర్థరూపాయికో ఒక ఫోటో కొని ఆయన స్మృతిమందిరంలో పెట్టవద్దు విగ్రహాన్ని వెంకట్టేముందు యోగ్యులైనవారి ఆమోదంపొందడం ఆవశ్యకం.

లాలాజపతిరాయ్ శతజయంతి ఉత్సవాలను 1965 లో ఆయన జన్మదినమైన జనవరి 28 నుంచి ఆయన ఆత్మార్పణంచేసిన నవంబరు 17 వరకూ జరపాలని నిర్ణయించారు ప్రజరాష్ట్రాలలోను ఇందుకొక ఉపసంఘం ఏర్పాటుచేస్తారు బహిరంగసభలూ, కవితాగోష్ఠులూ, రేడియోప్రసంగాలు, పారితోషిక, మహిళాసమావేశాలు పిల్లల క్రీడావినోదాలూ కార్యక్రమంలో కొన్ని అంశాలు శ్రీ అమరనాథ విద్యాలంకార్ కారదర్శిగా కేంద్రసంఘం ఏర్పాటు అయింది.

శతవార్షికోత్సవం 1863-1963

బ్రాండ్ KG కొనండి

శ్రేష్టమైన రకం

జిప్ ఫాసనర్స్

*సరిగా మూడు సంవత్సరాల అనుభవంగల విదేశీసంస్థచేతయారుచేయబడినది
*ప్రపంచంలోని పెద్ద YKK జిప్పర్ ఫ్యాక్టరీ, జిప్పర్ వారిసాంకేతికసహాయంగలది.
*మా వీర్ కండిషన్డ్ ఫ్యాక్టరీలో సరిపడ ఆటోమాటిక్ మిషనులే ఉపయోగించబడుచున్నవి
*మా సరుకులు సంపాదనద్వారా దిగుమతి చేయబడిన శ్రేష్టమైన ముడిసామానులు ఉపయోగించబడుచున్నవి

కియాన్‌గాన్ కం (కలకత్తా) ప్రైవేట్ లిమిటెడ్

4, కాబర్ట్ రోడ్, తంగం, కలకత్తా-28

దక్షిణ ఇండియాకు ఏజెంట్లు కె ఆర్ & కంపెనీ
నెం 16, స్ప్రింగర్ వీధి, 1 వ ఫ్లోర్, (లోవర్ స్కాయర్, మద్రాసు-1)

మీకు అవసరమైన ఉక్కు గొట్టములు మరియు ఫిట్టింగులకు మాతో సంప్రదించండి.

ట్యూబ్స్ & మాలియబిల్స్ లిమిటెడ్

(లోగడ : మద్రాస్ సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్)

దక్షిణ ఇండియాలో ఎస్ & ఎల్ పైపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

మా ద్వారా

ది ఇండియన్ ట్యూబ్ కంపెనీ (1953) లిమిటెడ్, కలకత్తా

వారికి నాగన్ బరువులలో ఆర్డర్లు యిచ్చువారికి ప్రత్యేక డిస్కౌంట్లు, షరతులు చూపగలము

మాతో అసోసియేటు డీలరుగా చేరుటకు ప్రవేశ రుసుములు లేవు.

పూర్తి వివరములకు మాకు వ్రాయండి

హెడ్ ఆఫీసు: 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

తంతి "GALVANIZE" టెలి 23901 (3 లైనులు)

బ్రాంచీలు

బెంగుళూరు, సికిందరాబాదు, విజయవాడ, కొచ్చిన్, మంగుళూరు, కోయంబత్తూరు

మొక్కల రక్షణకు మీరు ధైర్యంగా నమ్మతగినది

HEXAMAR

ఈ క్రిందివానిపై బాగా పనిచేస్తాయి
చీడపురుగు
జాస్సిడ్స్
మొక్కపేను
గొంగళిపురుగు
తపుటిపురుగు
పచ్చపురుగు
వగైరా చీడలు

పెస్టిసైడ్స్

ఎన్‌డ్రిన్ - 20 E.C

క్లోరినేటెడ్ హైడ్రో కార్బన్, మిక్కిలి శక్తివంతమైన క్రిమినాశిని మరియు దీని ఘాటు ఎక్కువ కాలము నిల్వవుండి పనిచేయును

పరమార్ 50

50% ఎమల్షనీ కాన్సెన్‌ట్రేట్, పారథిన్ పద్ధతిపై తయారైనది

తయారు చేయువారు:

భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

హెక్సామార్ హౌస్ : : మద్రాసు-19

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండను

మీరు ఎప్పుడు తీసుకోవాలి?



■ వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు, పిల్లలకు, పెద్దవారికీ, అన్నివాతావరణములలోను సంవత్సరములో అన్ని కాలములందు సిఫారసు చేయబడిన సాధారణమైన టానిక్.

■ ఎక్కువగా విటమిన్ బి కాంప్లెక్స్, మాల్ట్ ఎక్స్‌ట్రాక్టు మరియు ఆరోగ్యమునకు, పత్తువకు ముఖ్యావసరమైన ఇతర పదార్థములుకలిగి వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు ఆకలిని పుట్టించి సులభముగా జీర్ణమవుతుంది

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు

వార్నర్.లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు ఎస్ ఎ లో స్థాపితము)

మరణము

శ్రీ శ్రీ టి కుప్పుస్వామి నాయుడు

వీరు మద్రాసులో చిరకాలంగా ప్రముఖ వండ్ల తరకులుగా పేరుగాంచి మద్రాసు వండ్ల కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ నకు, మద్రాసు రాష్ట్ర పెరిషబుల్స్ మర్చంట్సు అసోసియేషన్ నకు అనేక సంవత్సరములుగా, వీరి మరణకాలము వరకు ప్రెసిడెంటుగా వుంటూండిరి ఈ విధముగా వీరు సై సంఘములకు మిక్కిలి సేవ చేస్తూ, 5-8-63 తేదీన అనేక బంధు మిత్రులను దుఃఖసాగరమున ముంచి దివంగతులైరి వీరి కుటుంబీకులకు వీరి సహచరులు తమసంతాప సానుభూతులను తెలియచేస్తున్నారు. మద్రాస్ ప్రూట్స్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్, మద్రాస్

సి. 130 రవాణా విమానాల తరలింపు

అమెరికన్ సిబ్బంది కార్యదీక్షకు భారతప్రభుత్వ ప్రశంస

న్యూఢిల్లీ ఆగస్టు 18 ఆడక్, సిపాలలో మన పౌనిక సైన్యపరాజకు అత్యవసర సామగ్రులు జేరవేస్తూ వచ్చిన అమెరికన్ సి-130 రవాణా విమానాలు ఈ నెలాఖరుకు పూర్తిగా వెళ్ళిపోతయని అధికారిత్యా ప్రకటించారు

ఎటువంటి వాతావరణ పరిస్థితిలోనైనా అత్యున్నత పర్వతశిఖరాలమీదుగా ప్రయాణించగల ఈ విమానాలను గత నవంబరులో, చైనా దండయాత్ర సందర్భంలో, మన ప్రభుత్వం కోరికపై అమెరికా ప్రభుత్వం పంపింది

ఈ సామగ్రుల రవాణా పథకంలో మన సైన్యయొక్క శక్తిసామర్థ్యాలు పెంపొందుతూ రాగా, ఈ విమానాలను క్రమంగా పంపివేస్తూ వచ్చారు ముందు ముందు మళ్ళీ ఎప్పుడైనా వీటి అవసరంపడితే తిరిగి కొన్ని ఇవి పంపించటానికి అమెరికా ప్రభుత్వం అనుకూల్యం తెలిపింది ఇక్కడ పనిచేస్తూ ఈ విమానాల తాలూకు సిబ్బంది మన సేవా కర్తవ్యదీక్షను భారత ప్రభుత్వం ఎంతో ప్రశంసించి ఆ సంగతిని ఇక్కడి అమెరికా రాయబారి ద్వారా అమెరికా ప్రభుత్వానికి కూడా తెలియచేసింది

ఇక్కడ కార్యకలాపాల నిర్వహణలో ఈ విమానాల దళం అధినాయకుడు, తదితరులూ భారత పైనిక, పైమానిక దళాల సిబ్బందితో కలసి మెలసి పని చేశారు

భారతవ్యవసాయ ఉద్యోగవ్యవస్థ

శ్రీ గురుగార్ ఆగస్టు 18 ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పద్ధతిలో అఖిలభారత అగ్రికల్చర్ సర్వీస్ ఒకటి (వ్యవసాయఉద్యోగ వ్యవస్థ) ఏర్పాటుచేయాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

ప్రతిపాదనపై తమ తమ అభిప్రాయాలను తెలియపరచవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కన్నిటికీ ఒక లేఖ పంపినట్లు తెలిసింది

మైసూరు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఎలా ఖరుతో మాట్లాడుతూ ప్రభుత్వం యీ యాన్ని త్వరలో పరిశీలిస్తుందని తెలియజేశారు.

బొకారోపై వచ్చే ఏడు పునఃపరిశీలన

—మోర్గన్ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 18

బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు 51 కోట్ల 20 లక్షల డాలర్ల ఋణం ఇవ్వాలని భారత్ చేసిన అభ్యర్థన వచ్చేఏడాది మళ్ళీ పరిశీలనకు రాగలదని ప్రజాప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షులు శ్రీ థామస్ మోర్గన్ నేడు 'టెలివిజన్ గోష్ఠిలో తెలిపారు

170 కోట్ల డాలర్లు ఖర్చుకాగల ఈ కర్మాగారానికి విదేయిన ఋణం ఇవ్వడానికి విశ్వసించేముందు వచ్చే మార్చి-ఏప్రిల్‌లో ఈ సంఘం ఎదుట హాజరు కావడానికి "అ తర్జాతీయ అభివృద్ధి అమెరికన్ సంస్థ" డైరక్టరు శ్రీ డేవిడ్‌బేల్ నాగ్పూరు సందర్శనం చేసినప్పుడు చెప్పారు బొకారో కర్మాగారం స్థానంలో అమెరికా సాయపడకుండా అడ్డుపడే అధికారం ఈ సంఘానికి కలదని వెల్లడించారు క్రమతత్త ఆర్థిక సంవత్సరానికి ఆమోదింపబడిన విదేశీ మోయంలో భార

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ పాడ్యమి

1963వుల ఆగస్టు 20 మంగళవారం

సూర్యుడు పాడ్యమి క 1 8, మరు క 9-35, సర్యం పా 5-58 ల 7-38 కు

తు॥ రేపటి ఆగస్టు 21 బుధవారం

చంద్రుడు క. 1-42; పూర్వపల్గుణి క. 10-44; సర్యం పా 6-26 ల 8-9 కు

ఆంధ్రపత్రిక

ఒకులేయుని యొకరించిన
పరమపత్ర యాజీయము. తన మనవంబువకగ దా
రులకు దవి పేయుకువి!
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ పాడ్యమి మంగళవారం

బొకారో

భారతి దేశంలో ఇటీవలి పరిశీలకూ అమెరికన్ రాయబారిగా పనిచేసివెళ్లిన ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ ప్రజాపతి నిధులసభ తాలూకు అప్రోప్రియేషన్ సంఘముందు సాక్ష్యమిస్తూ, బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అమెరికా సహాయం చేయకపోతే, భారత అమెరికాలమధ్య సంబంధాలు చెడిపోగలవని చేసిన హెచ్చరికలకు అతిశయోక్తి ఏమీ లేదు. ఈ ప్రాజెక్టు సానుకూలంగా కుదుంటా, అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నందువల్ల, ఈ దేశంలో అమెరికాపట్ల ఏర్పడుతున్న అసహ్యభావాన్ని ఉత్తరోత్తరా కలుగబోయే ఫలితాలను బాగా గ్రహించే ఆయన ఆ హెచ్చరిక చేశారు

అసలు ఈ ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో ఆయాచితంగా ముందుకు వచ్చింది అమెరికన్లే. భిలాయ్‌లో ఉక్కు ఫ్యాక్టరీ కట్టిపెట్టి రష్యా ఎంతో ఘనత సంపాదించింది గాబట్టి తామూ అవి చేయదలచామని ద్వితీయ ప్రణాళికాకాలంనుంచీ అడపాదడపా ప్రకటనలు చేస్తూ వచ్చారు అందువల్ల బొకారోకు అమెరికా సహాయం అయ్యేటట్టు నన్న నమ్మకం మనకేర్పడింది కాని గత మూడేళ్ళుగా, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఒక నిర్ణయానికి రావడంలో అమెరికా అనుసరిస్తున్న పద్ధతి చూస్తే ఇదంతా ఆరంభ శూరత్వమేనా అనిపిస్తోంది మొదట్లో అమెరికా విదేశీ సహాయసంస్థ నిపుణులబృందాన్ని పంపి దర్యాప్తు చేయించింది దాదాపు రెండేళ్లు దర్యాప్తుచేసి, ఫ్యాక్టరీ నిర్మాణం సాధ్యమే, అన్ని హంగులు ఉన్నాయని ఆ బృందం నివేదిక ఇచ్చిన తరువాత, ఫ్యాక్టరీకి కావలసిన ముడిసరుకు (అదిపుష్కలంగా ఉందని తెలిసికూడా) విషయం పరిశీలించడానికి మరోసంఘాన్ని పంపాలని ఆలోచనచేసింది ఈ తంతుకు లోబడి ఏదోవిధంగా కెనెడి ప్రభుత్వం, బొకారో ఫ్యాక్టరీకి సహాయం అర్థిస్తూ కాంగ్రెస్‌కు ఒక ప్రతిపాదన పంపగా అక్కడ కాంగ్రెస్ ఉపసంఘాలు ఆ ప్రతిపాదనను అదేపనిగా పడపోస్తున్నాయి ఈ పడపోతలో చివరకు మిగిలేదేమిటన్న ప్రశ్ని అటుంచి, ఈ పడపోతే వచ్చే సంవత్సరందాకా కొనసాగదని తేలిపోయింది ప్రజాప్రతినిధుల సభ విదేశీ వ్యవహారాల సంఘం 64 మార్చి ఏప్రిల్ నెలలో సమావేశమైన విదేశీ సహాయసంస్థ డైరక్టరుండి మరికొందరు ప్రముఖులనుండి సాక్ష్యం సేకరించాలట, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం లాభంలేదని తేలితే, అధ్యక్షుని ప్రతిపాదనను వీటో చేసే అధికారం ఈ సంఘానికి ఉండట ఏ ప్రాజెక్టు అయితే మన పారిశ్రామికాభివృద్ధికి అర్థికాభ్యున్నతికి అత్యవసరమని మనం తహతహపడుతున్నామో, ఆ ప్రాజెక్టుపట్ల అమెరికన్లు అవలంబించిధోరణి ఇది

ఎందుకు అమెరికను ఇలా చేస్తున్నారో బోధపడదు బొకారో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో నిర్మించవలసిన ఎలేదని, ప్రైవేటు రంగానికి వదలిపెడితే, అమెరికా సహాయంతో నిమిత్తం లేకుండానే వారు నిర్మించుకోగలరని, అమెరికన్ వర్గాలలో ఒక అభిప్రాయం ప్రబలినట్లు వింటున్నాం. గాల్‌బ్రేత్ అన్నట్లు ఇది కేవలం కట్టుకథే కాదు, బొకారోను ఎగవేయడానికి కనిపెట్టిన సాకుగాఉంది 800 కోట్ల రూపాయల పెట్టుబడితో, స్వయంగా ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించే తాహతు భారతదేశంలో ప్రైవేటు రంగానికి లేదని అందరికీ తెలుసు ఆ సంగతి మన పారిశ్రామికవేత్తలే ఒప్పుకుంటున్నారు ఇటీవల కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ టాటా బొకారో ఫ్యాక్టరీ గురించి శ్రీ తాత అన్నమాటలు ఈ సందర్భంలో గమనార్హం: "ప్రైవేటు రంగానికి అనుమతి ఇచ్చినప్పటికీ, ఏడడికి 10 లక్షల టన్నులకు మించి అదనంగా ఉక్కు ఉత్పత్తిచేసే స్తోమతులేదు ఒకటన్ను ఉక్కు ఉత్పత్తి చేయాలంటే, ప్రారంభంలో అందుకు కావలసిన పెట్టుబడి వ్యయం టన్నుకు 1 కి 1500—2000 మధ్య ఉంటుందని అంచనా ఈ వ్యయం, ప్రైవేటు రంగంయొక్క ఇప్పటి మొత్తం సాధనసంపత్తిని ఉత్తరోత్తరా సాధించగల సాధనసంపత్తిని కూడా మించుతుంది" అందువల్లనే బొకారో ప్రభుత్వ రంగంలో నిర్మాణమవాలని చెప్పడానికి నేనువెనుదీయలేదు కాగా మూడవప్రణాళికలో 100 లక్షల టన్నులు, నాలుగవ ప్రణాళికలో 180 లక్షల టన్నులు ఉక్కు ఉత్పత్తిని భారతదేశం ప్రైవేటురంగం సహాయంతో సాధించగలధనడం అర్థంలేని మాట

అసలు రహస్యం అమెరికాలో కొన్ని వర్గాలకు ప్రభుత్వరంగంలో కాని ప్రైవేటు రంగంలో కాని బొకారో ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం ఇష్టంలేదు "భారతదేశంలో తయారయ్యే ఉక్కుకన్నా కొంతగా అమెరికాలో తయారుచేసి సప్లయి చేయవచ్చు అందువల్ల మన ఉక్కుపరిశ్రమలో నిరుద్యోగం తీరిపోగలదు"ని ప్రజాప్రతినిధుల సభ ఉపసంఘం అధ్యక్షుడు ఆండ్రూస్ అన్న మాటలనుబట్టి ఆ రహస్యం బయటపడుతున్నది

భారతదేశం అభివృద్ధి అమెరికా ఇంతవరకు రు 2 వేల కోట్ల పైచిలుకు సహాయం ఇచ్చి ఎంతో ఉదారంగా వ్యవహరించింది భారతప్రభుత్వము, ప్రజలు కృతజ్ఞులై ఉన్నారు కాని బొకారో ఫ్యాక్టరీ విషయంలో వ్యర్థులా భాన్నాశించి సహాయం నిరాకరించినట్లయితే ఇప్పటివరకూ భారత్ పట్ల తాము ప్రదర్శించిన ఔదార్యం కోల్పోయినట్లవుతుంది

పార్లమెంటులో పరిస్థితి:

ప్రధానిపై ప్రతిపక్షాల అవిశ్వాసం

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆరంభమైన మొదటి వారంలోనే ప్రభుత్వానికి— ప్రతి పక్షానికి మధ్య జరగవున్న సంఘర్షణలోని ప్రధానాంశాలు మాచేవగా కానవచ్చాయి ప్రభుత్వ విధానాలకు సంబంధించిన కొన్ని ప్రధానాంశాల మీద ప్రధాన మంత్రి వరుసగా లోక్‌సభ ప్రకటన చేస్తూరాగా, సమావేశం తొలిరోజున ప్రతిపక్షాలు రెండు అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనకు సభవారి అనుమతిని కోరాయి అందులో కమ్యూనిస్టులు తెచ్చిన ప్రతిపాదనను 36 మంది సభ్యులు మాత్రమే అనుమతించినందున, కనీసం 50 మంది అయినా వోటు చేస్తేనే కాని అవిశ్వాస తీర్మానం చర్చకు రాదనే నిబంధన ఉన్నందున, కమ్యూనిస్టుల ప్రయత్నం విఫలమైపోయింది ఆచార్య కృపలానీ ప్రతిపాదించిదానిని 72 మంది సభ్యులు సమర్థించినందున, దానిని చర్చకు పెట్టారు ఈ విధంగా పార్లమెంటు సమావేశాలలో మరుగుదుడుగు, కరుకుదనం ఆరంభమైంది

క్రిందటి ఏడాది అక్టోబరులో కమ్యూనిస్టు చైనా దురాక్రమణ కొనసాగించిన అనంతరం దేశ రాజకీయ పరిస్థితులలో వచ్చిన మార్పులు, రాజకీయ శక్తులలో కొత్తగా వచ్చిన సమీకరణంగా శ్రీ నెహ్రూ నాయకత్వాన ఉన్న ప్రభుత్వం మీద అవిశ్వాస ప్రకటనకు ప్రతిపక్షాల వారందరూ ఇప్పుడు ముందుకు రావడానికి నిలువడింది

శ్రీ నెహ్రూ ప్రధాని పదవి నుంచి జాతీయ నాయకత్వం నుంచి శైథిల్యంలో పార్లమెంటులో మాట్లాడడం, డాక్టర్ లోహియా అనుచరులను మినహాయిస్తే, ప్రతిపక్షంనుంచి ఇలాంటి మాట వినిపించడం సంగతి అలా ఉంచి, అసలు మాచేవగా రావడమనేది కొన్ని నెలల కిందట అసంభవంగా కనిపించింది దేశీయ సమస్యలలోను, అంతర్జాతీయ వ్యవహారాలలోను జరిగిన లోటుపాట్లను గురించి సభలో తీవ్రమైన విమర్శలు, ఖండనలు మాత్రమే వినవచ్చేవి కాని, శ్రీ నెహ్రూ ప్రధానమంత్రి పదవి నిర్వహణను నిరసించి మనేది ముఖాముఖిని ప్రతిపక్షం నుంచి కూడా వినవచ్చేది కాదు కాని ఇప్పుడు ప్రతిపక్షాలన్నీ కమ్యూనిస్టుల నుంచి స్వతంత్ర పార్టీ సభ్యులవరకు, ఏ పార్టీకీ చెందని స్వతంత్ర సభ్యులు కూడా ఇప్పుడా మాటను— ప్రధాని నాయకత్వాన్ని నిరసించడాన్ని పదేపదే ఉద్ఘాటిస్తున్నారు.

అయితే కేంద్ర ప్రభుత్వంమీద ప్రధాన మంత్రి నాయకత్వంమీదను ప్రతి పక్షాలకు విశ్వాసం లేకపోవడానికి కారణాలు విభిన్నంగా ఉన్నాయి: కొన్ని సందర్భాలలో ఇందుకు సంబంధించిన వారి భావాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి ఉదాహరణకు కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలు చివరకు ఆచార్య కృపలానీ పేరుమీద ఉన్న అవిశ్వాస తీర్మానాన్ని బలపరచిన విభిన్న పక్షాలలో భావదారిణి రీత్యా గాని, అనుసరణీయమైన విధానాన్ని గురించి కాని ఏకాభిప్రాయం లేదు. చివరకు అనుసరించే విధానంలో ప్రతి ఒక్క అంశంమీద వేరి మధ్య విభిన్నాభిప్రాయాలు ఉన్నాయి అయితే వారి మధ్య ఒకేఒక ఏకాభిప్రాయం ఉంది— అదేమంటే ప్రస్తుతం తమ మధ్య ఎంతగా విభిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ— గత పదహారు సంవత్సరాలుగా చివరకు ప్రతిపక్షం నుంచి పొందిన విశ్వాస ప్రకటన, ఇక నుంచి పొందదానికి వీలువడదని.

ఈ విధంగా పార్లమెంటు వాతావరణంలో వచ్చిన మార్పులు— దేశంలో పెరుగుతున్న రాజకీయ సంఘర్షణలకు, స్వాతంత్ర్యం సిద్ధించిన 16 సంవత్సరాల అనంతరం కూడా దేశ పరిస్థితులు నిర్వహణ క్రమంగా లేనందున ప్రజలలో వచ్చిన అసంతృప్తికి, నిరుత్సాహానికి ప్రతి బింబంగా ఉన్నవి లాడిలో చేరిన పెక్కుమంది సభ్యులు, అందులో కొందరు కాంగ్రెసు వాదులు కూడా అంగీకరిస్తున్నారు బొంబాయిలో జరుగుతున్న సమ్మె, అది పార్లమెంటులో చర్చకు రాకుండా వివారించడం, దేశీయ వ్యవహారాల మంత్రి చిన్న ప్రకటన చేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు పార్లమెంటు భవనం ముందు జరిగిన రెండు ప్రదర్శనలు— ఒకటి జనసంఘం, సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన, రెండవది కాంగ్రెసు వారి ఆధ్వర్యాన, పార్లమెంటు సమావేశం తొలిరోజున జరగడాన్ని, కమ్యూనిస్టులు, సంకీర్ణ కాంగ్రెసు వాదులు కూడా ప్రదర్శనల సన్నాహంతో ఉండడాన్ని ఇందుకు నిదర్శనగా పేర్కొంటున్నారు.

అయితే ఇదంతా ఎంతవరకు పార్లమెంటులోను, దేశంలోను ప్రధాని శ్రీ నెహ్రూపట్ల అధికారాన్ని తగ్గించగలదనేది చెప్పడం కష్టం, ఈ పరిణామాలు ఒక కొనకు రావడానికి కొంత వ్యవధి పడుతుంది అయితే ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో చర్చ అనేది ఈ పరిణామాలకు వాంది కాగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

(ఐ. పి. ఎ)

ఇరాక్ సిరియాలకు చైనా ఋణాలు

కైరో, ఆగస్టు 18 ఇరాక్, సిరియాలకు చైనా చెప్పదగిన పెద్దమొత్తాలు ఋణాలుగా ఇవ్వజూపిందని తెలిసింది. పశ్చిమాసియాలో రష్యా పట్టుకుపుడ వ్యాప్తిని అడ్డుకోవడమే ఇందుకు కారణమని పరిశీలకులు వాఖ్యానించారు ఇరాక్—రష్యాల మధ్య త్రైమాసిక సంతకం పరిబంధాలు బిడిసిపోవడంవల్ల పరిస్థితిని తనకు అనుకూలంగా వుపయోగించుకోవాలని చైనా భావిస్తోంది చైనా పర్యటనలోగాని ఆరబ్ రాజకీయాలలో కైరో వ్యతిరేక శక్తులు బలపడ్డవని పరిశీలకుల వూహ ఇరాక్ రివల్యూషన్ కమాండ్ కౌన్సిల్ ఈ ఎత్తుగడలకు కర్తగా గుర్తిస్తూనే వున్నది. వీరంటున్నారు.

ఉదయపూర్, ఆగస్టు 17 మనదేశాభివృద్ధికి, ప్రజల సౌభాగ్యం సమృద్ధికావటానికి, దేశం ఒక సంఘటిత రాజ్యంగా అవతరించాలనే మనకలల నిజం కావటానికి వ్యవసాయం కీలకమైనదని కేంద్ర వ్యవసాయ మంత్రి దాదా రాం పరాగ్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

వారు భారత వ్యవసాయ, పశువైద్య సాంస్కృతికాలోచనల్లో విద రణవిద్యాభివృద్ధికి సంబంధించిన సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు

బోనస్ కమిషన్‌లో తీవ్ర విభేదాలు

నివేదిక సమర్పణం ఆలస్యంకాగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఇతిపూర్వం అనుకున్నట్లు బోనస్ కమిషన్ వారు తమ నివేదికను సెప్టెంబరులో సమర్పించ బోవడంలేదని, వారు తమ ఈ నివేదిక సమర్పించేవ్పటికి ఇంకా కొంత ఆలస్యం అవుతుందని తెలియవస్తున్నది

ఇప్పుడు ఈ విషయాన్నిగూర్చి ఆలోచిస్తున్న వర్తమానాన్నిబట్టి ఈ నివేదిక ఈ సంవత్సరాంతంలో సమర్పించ బడగలదని తెలియస్తున్నది.

ఇది ఒట్టా ఆలస్యం కావడానికి ఈ సంఘంలోని కార్మిక ప్రతినిధులు కొంతకారణమని ఈ ప్రతినిధులు పారిశ్రామికమైన నివేదిక ప్రతులు ఇవ్వడానికి సమర్పించ బడేట్లు మాడాలన్న జాప్యతను ప్రకటిస్తూవుండటం ఇందుకు కారణ కిరోతున్నదని అభిజ్ఞులు చెబుతున్నారు

బోనస్‌సంఘం లేక కమిషన్‌లోని కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులకు మధ్య కొన్ని అభిప్రాయ భేదాలు నిర్వచ్చాయి. ఇప్పుడు అవి రెండువిధాలుగా వున్నట్లు తెలుస్తున్నది

ఇందులో మొదటి విభేదం బోనస్ మాత్రానికి సంబంధించింది కార్మిక ప్రతినిధులు బోనస్‌ను లాభంతో ముడిపెట్టాలని అంటున్నారు అంటేగాక బోనస్ మొత్తాన్ని ఎక్కువ చేయడానికి సుప్రీం కోర్టు నిర్ణయించేవిధి నిర్బంధనను సవరించాలని గూడా వీరు కోరుతున్నారు

కాని యజమానివర్గం ప్రతినిధులు బోనస్‌ను ఉత్పత్తితో ముడిపెట్టాలంటున్నారు

చట్టం(ప్రకారం కనీసపు బోనసు చెల్లించే నిర్బంధనుండాలన్న విషయం పైగా గూడా ఈ ఇరువర్గాల మధ్యను విభేదాలు ఉన్నాయి. ఇది రెండోవిభేదం ఇటువంటి కనీసపు బోనస్ చెల్లింపుకు సంబంధించి చట్టం విధిస్తున్న పోనీపుడాలన్న వాదాన్ని యజమానివర్గం ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కార్మికుల ప్రతినిధులు అట్టి పోనీపుండి తీరాలంటున్నారు.

ఇప్పుడు ఈ రెండువర్గాలమధ్య ఈ విభేదాలను కొంతవరకు సర్దుబాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి పెద్దింబరు రెండోవారంలో ఈ కమిషన్ ఢిల్లీలో సమావేశం కాబోతున్నది అప్పుడు తిరిగి ఇందుకుగాను గట్టి ప్రయత్నం జరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 ఆస్ట్రేలియాలో తయారైన అణుధార్మికశక్తికల కోబాల్ట్‌ను పుట్టుకురావు చికిత్సకోసం మద్రాసు పుట్టుకురావు చికిత్సాకేంద్రానికి కొలంబో ప్రణాళిక క్రింద కానుకగా పంపుతున్నారు

మేరీ లాడర్స్

జర్మనీలో శ్రీమతి మేరీ ఎలిజబెత్ లాడర్స్ పేరెన్ డ పేరు విన్నవారు వుండరు. మహిళోద్యమానికి వాండి ప్రవర్తనగా చివ మహిళామణిగాని స్త్రీల హక్కులకోసం పోరాడి సాధించి వారి రత్నంగా రాజకీయ రంగంలో సాటిలేని మేటి దురీమణిగా, మహిళాలోకానికి ఆదర్శవారిగా, మార్గదర్శిగా అమెరిక్కా జర్మనీలోనే కాదు యూరోప్ ప్రపంచానికి సుపరిచితురాలే అమెకు ముందు జర్మనీ రాజకీయరంగంలో స్త్రీ లెవరూ లేరు ప్రధమంగా పాదమోపిన ఘనత శ్రీమతి లాడర్స్‌కే దక్కింది అమె కేవలం రాజకీయ రంగంలో ప్రవేశించడమే గాదు, సాంఘికంగానూ, రాజకీయ రంగంలోనూ ప్రవేశం లేకుండా పురుషునిచే ఆగ దొక్కబడినమహిళలోకంలో చైతన్యం కలిగింది ఎన్నో శిక్షణ పనుల వడని ఆటు వంటి పార్లమెంటులోనూ తీవ్రంగా పోరాడి స్త్రీకి పురుషులతోబాటు రాజకీయ, సాంఘిక రంగాల్లో సమాన హక్కుల్ని సంపాదించి పెట్టి కృతకృత్యురాలైంది

శ్రీమతి లాడర్స్ పదునెనిమిది సంవత్సరాల వయస్సులో బెర్లిన్ నగరంలో జన్మించింది సంతొమ్మిది సంవత్సరాల వయస్సులో ఎండైడ్ డిలో అర్థిక న్యాయశాస్త్రాల్లో డాక్టరేట్ సంపాదించింది ఆ శాస్త్రాల్లో డాక్టరేటును పొందిన ప్రథమ మహిళ ఆమే విద్యాభ్యాసం అయిపోగానే ఆమె ఎడిటర్ గా పత్రికా రంగంలో అడుగుపెట్టింది ఆ తరువాత ఆమె పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయింది ఆమె ఏడుగురు పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్నంతకాలం ఆమె ఒక పార్లమెంటు భవనంలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పనిచేశారు ఎన్నో ఒక్కటి బాధ్యతలను నిర్వహిస్తూనేవుంది ఇటు పార్లమెంట్‌లోనూ అటు సభలోనూ ఆ మె ఇచ్చినన్ని ఉపన్యాసాలు ఎవ్వరూ ఇచ్చివుండరు రాజకీయ సాంఘికరంగాలో ఆమె సాధించిన మన విజయాలకు అంతులేదు అయినా తమ చేయవలసిందేదో వుందని భావిస్తుంది పార్లమెంట్‌లో ఆమె లేనిలోటు ఇప్పటికీ ఎప్పటికీ తీరదని సభ్యులు ప్రతిపక్షం వారు కూడా పదేపదే ఆమెమీద పొగడ్తల వర్షం కురిపిస్తారు

జర్మనీ పరితలో శ్రీమతి మేరీ ఎలిజబెత్ లాడర్స్ (పేపెన్ డ) సువర్ణ శకాన్నే ప్రారంభించింది పాంఘీ, రాజకీయరంగాల్లో పాక్కుడ వేసి లేకుండా, మ్రగుతున్న స్త్రీ జాతిలో చైతన్యాన్ని కల్గించి, ఉద్యమాన్ని నడపడమే గాకుండా, ఎన్నో క్లిష్ట సమస్యలను నిర్భీతితో ఎదుర్కొని, స్త్రీకి పురుషునితోబాటు సమాన హక్కులను సాధించిందామె పంతొమ్మిదివందల ఆరవై ఒకటిలో విశ్రాంతికోసమని ఆమె పార్లమెంటు నుండి వైదొలగింది. నేడు ఆమె జన్మస్థానమైన బెర్లిన్‌లో నివసిస్తూ, పగర రాజకీయాల్లో పాల్గొంటున్నది ఇటీవలే ఆమె ఎనభైఐదవ జన్మదినోత్సవం చేసుకుంది

ఆమె ఏడుగురు పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్నంతకాలం ఆమె ఒకటి పార్లమెంటు భవనంలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పనిచేశారు ఎన్నో ఒక్కటి బాధ్యతలను నిర్వహిస్తూనేవుంది ఇటు పార్లమెంట్‌లోనూ అటు సభలోనూ ఆ మె ఇచ్చినన్ని ఉపన్యాసాలు ఎవ్వరూ ఇచ్చివుండరు రాజకీయ సాంఘికరంగాలో ఆమె సాధించిన మన విజయాలకు అంతులేదు అయినా తమ చేయవలసిందేదో వుందని భావిస్తుంది పార్లమెంట్‌లో ఆమె లేనిలోటు ఇప్పటికీ ఎప్పటికీ తీరదని సభ్యులు ప్రతిపక్షం వారు కూడా పదేపదే ఆమెమీద పొగడ్తల వర్షం కురిపిస్తారు

(యు జి యస్)

మోసిం ఓవరాఫ్

పూరి చేసుకొని బయటికి వెళ్ళినాటికి ఆమె వెళ్ళిపోయే ఆఫీసర్గ, ప్రైవేటుసరి ఆఫీసర్గ అనుభవం గడించింది ఆ పైన రాజకీయ రంగంలో ప్రవేశించింది యుద్ధానికి పూర్వం 1912-32 లేదా పాగేలోనూ యుద్ధం తరువాత 1945-61 ఫెడరల్ జర్మనీ పార్లమెంటులోనూ సభ్యురాలుగా వుంది 1961 లో విశ్రాంతి కోసం రాజకీయ రంగంనుంచి విరమించేంతవరకూ దీనుగా ఓక సీనియారిటీ ప్రెసిడెంట్‌గా వ్యవహరించింది వాన్సిలర్ ఆడినర్ గారి పార్లమెంట్‌లో అంతా దీర్ఘ సభ్యురాలుగా వున్నవారు ఆమె తప్ప మరెవరు లేరు

ఆమె పొడుగరి ఎప్పుడూ ఉత్సాహంగా గాంభీర్యపు కుర్చీమీద వుంటుంది ముఖంలో కార్యదీక్షత మాటల్లో దీక్ష ప్రతిబింబిస్తుంటాయి మగ్గుబుట్టె నత్తల అనుభవాని చాటుతుంటుంది ఆకర్షణీయమైన హృదయం ధైర్యధీరత దయం మాటల్లో నిస్పృహమైన సౌజన్యం ప్రతిపక్షం వారినిగూడ కలవాగా నవ్విస్తుంది గ్గాటి ఆమెకు పరిఉజ్జ్వల పార్లమెంటులో ఎవరూలేరు ఆమెకు మైనప్పుడు ఆమె తీవ్రరూపాన్ని దాలుస్తుంది ఆమె విమర్శలు విష్ణుగట్టి లేని సంపాదనలు, బాధ తల పర్యవసాన, ప్రతిపక్షంవారి ప్రశంసలనే అందుకున్నాయి వాదంలో వేడి, నిర్ణయం, ద్యుతినిశ్చయం పరిపక్వతలు సభలో ఎన్నో రాజకీయ ద్వంద్వయుద్ధాల్లో ఆమెకు విజయాన్ని చేకూర్చాయి ఎన్నడూ ఆమె ఓటమిని ఎరుగదు వ్యంగ్యోక్తులను విపరీతంలో ఆమెకు సరి మరెవరూలేరు వేడు 'మానవ తంటే మరేకాదు మగవారి ఆధిక్యత' వంటి వ్యంగ్యోక్తుల్ని ఎన్నడూ మరువలేదు

జాతి పురుషుల్లకు, స్త్రీ పాక్కులకు సంధానకర్తగా ఆమె తన జీవితాన్ని అంకితం చేసింది ప్రపంచ కాంతికై మహిళల కర్తవ్యాన్ని వివరిస్తూ సంతొమ్మిదివందల ఏభైఏడులో ఆమెచ్చిన సందేశం దేశ దేశాల్లోని మహిళలు మరువలేదు ఆమె దేశానికి ప్రపంచానికి చేసిన సేవ అపారం

ప్రపంచశాంతికై ఆమె కృషిని మెచ్చుకుంటూ స్కాండినేవియాలోని లిబరల్ రాజకీయపక్షం సంతొమ్మిదివందల అరవై ఒకటిలో నోబుల్ శాంతి బహుమానానికి శ్రీమతి లాడర్స్ పేరును ప్రతిపాదించారు కాని ఆ సంవత్సరం ఆ బహుమానం ఎవ్వరికీ ఇవ్వటం జరుగలేదు

శ్రీమతి లాడర్స్ ఇటీవలే తన ఎనభైఐదవ జన్మదినోత్సవం జరుపుకుంది ఆ దివ్యదు తన జన్మస్థలమైన బెర్లిన్‌గరంలో వసిస్తున్నది తూర్పు పశ్చిమ బెర్లిన్‌లను మధ్య లేగి వ ఘర్షణలప్పుడు ఆమె నేడు పగర రాజకీయాల్లో పాల్గొంటున్నది

శ్రీమతి లాడర్స్ ఒక గొప్పఉద్యమం లేదా మానవ మహిళోద్యమాన్ని, ప్రారంభించటం జయప్రదం చేయటం, ఆశయాన్ని సాధించటం అన్నీ ఆమె చేయకల్గింది ఆమె నిరాడంబరజీవి ఆలవాటోషి రోమరిత

మోసిం ఓవరాఫ్

లేఖలు

కాంగ్రెసుసంస్థ బాగుపడాలని ఆకాంక్షవుంటే?

ఆర్యా!

అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రముఖులు రాజీనామాలిచ్చి సంస్థకోసం పూర్తి కాలాన్ని వినియోగించాలన్న అఖిలభారత కాంగ్రెసు సంస్థ ఆమోదించిన తీర్మానం అధికారపీఠ నిషేధ చట్టం లాంటిది ఈ తీర్మానం చరిత్రాత్మకమైనదని పార్టీ నాయకులు దానిని త్రికరణశుద్ధిగా అమలుపరుచుటలో అడ్డంకులు కల్పించే వారు వెంటనే పార్టీ నుండి బహిష్కరింపబడుట శ్రేయస్కరము ముఖాలా వేర్పరచుకొని అధికారాన్ని అంటిపెట్టుకొని యుండుటకై సంస్థను కూడా ధిక్కరించువారి కీడి యొక గొడ్డలిపెట్టు

అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రముఖులు వెంటనే తమ పదవులకు రాజీనామా లిచ్చి శ్రీ నెహ్రూగారి ఆదేశాన్ని ఎదురు చూడాలి ఇందుకు మినహాయింపులు కావాలని కోరువారు తమ వక్ర బుద్ధిని చాటుకొనుటే యగుచుగదా! ప్రముఖ నాయకులు ఇచ్చిన రాజీనామాలను అంగీకరించుటలో శ్రీ నెహ్రూగారికై ఏవిధమైన ఒత్తిడి లేకుండా ఉండడం తెలివిగల పెద్దల లక్షణం కొందరు (వి) నాయకులు తమ తీర్మానాలద్వారా ఈ విషయంలో శ్రీ నెహ్రూగారికి కలతలు కల్పించడం వారి పతనబలాన్ని ప్రదర్శించడమే కాగదుగదా! ఒక ముఖ్యవారు పిలే కావాలని తీర్మానం చేస్తే ఇంకొక ముఖ్యవారు వ్యతిరేకమైన తీర్మానం చేయుటకు వాతావరణమేర్పరచినట్లగుట లేదా? కలతలు లేని రాష్ట్రాల ముఖ్య మంత్రులను మాత్రం సంస్థ కొరకు తీసుకోవాలని అంటే, కలతలున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులనే తీసుకోవాలి— అట్లు చేస్తేనే కలతలు తగ్గుతాయని అనని వారుండరు గదా?

అధికార వ్యామోహం దానిని అంటిపెట్టుకొని ఉండాలన్న ధోరణి వల్లనే ఆంధ్ర ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల మంచి పేరు పతిష్టలు మంటగలసి పోతున్నవి ప్రస్తుతపు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలు, మన వాయుకుటెలువంటి వారో, పవిత్రమైన సంస్థ ఎంత హీనస్థితికి దిగ జారిందో నిరూపించుచున్నది నీతి నిజాయితీలకు స్థానం ఎక్కడ ఉండాలని వెతుక్కోవలసి వచ్చింది ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తమ సమయస్ఫూర్తి సహనములను నమ్ముకొని అధికారాన్నంటిపెట్టుకొని నిరంకుశ పాలన జరిపి అపకీర్తి పాలుగాకుండా, ఆదర్శప్రాయంగా ఇంకొక రాష్ట్రంలో సంస్థ కొరకు పాటుపడి కీర్తిని సంపాదించుకొంటే వారివల్ల మన రాష్ట్రానికి మరి ఏ పేరు రాగలదు రాష్ట్రంలో కీచులాటలు వారావరకు తగ్గగలవు కూడా

శ్రీ నెహ్రూగారు పై తీర్మానాన్ని తుచ తప్పకుండా అమలు జరుపగలరు. ఎందరెన్ని అడ్డంకులు పెట్టినా ప్రయోజన ముండదనుటలో సందేహంలేదు ఈ తీర్మానాన్ని అమలు పరచుటలో శ్రీ నెహ్రూగారు— ఒక రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రముఖులను ఇంకొక రాష్ట్రంలోను ఆ రాష్ట్రాల వారిని మరియొక రాష్ట్రానికి నియోగించుకొనిన అయా రాష్ట్రాలలోని కీచులాటలు తగ్గి సంస్థ బాగ పడుటకు బాట ఏర్పడగలదు మద్యపాన నిషేధ చట్టం లాగా గాకుండా పై తీర్మానాన్ని త్రికరణశుద్ధితో అమలు జరిపి సంస్థను బాగు పరచి న్యాయ పరిపాలనను వెంకట్నుదురు గాక.

(మంత్రాలయం) కె. లక్ష్మీశ్వరమ్మ

* * *

మూలదోషం ఏమిటి?

ఆర్యా!

శ్రీ కామరాజు తీర్మానము ప్రకారము పదవులలో యున్న సీనియర్ కాంగ్రెసు నాయకులు మాత్రము పదవులు వదలి, సంస్థలో చేరినంత మాత్రాన కాంగ్రెసు సంస్థ పటిష్టము కాగలదను నమ్మకము ఎక్కడిది? ఇంతవరకు రాష్ట్ర కాంగ్రెసు సంఘాలలో సీనియర్ కాంగ్రెస్‌వారే వున్నారు వారిగుండా కలతలు సంభవించడములేదు అధికార పార్టీలో యున్నవారే సంస్థలను తమ గుప్పిట పెట్టుకొని నిరంకుశముగా ప్రవర్తించుచూ ప్రభుత్వములో బంధుప్రీతి, ఆశ్రితపక్ష పాతము కులతత్వము, గ్రూపు ముఠా తత్వములు రెచ్చగొట్టుచూ కింది వర్గములకు అన్యాయము చేయుచూ సమాన ప్రాతినిధ్యము ఇవ్వక నిరంకుశముగా ప్రవర్తించుచున్నందుననే, కాంగ్రెసు సంస్థపై ప్రజలకు విశ్వాసము పోవుచున్నది ఇటువంటి వారి ఈ వాడు అన్ని రాష్ట్రముల అధికారములో యున్నవారు కాంగ్రెసు సంస్థలను, అధిష్టాన వర్గమును ధిక్కరించుచున్నారు ఈ సీనియర్ నాయకులే పదవులు వద

రష్యాకు మరో రు 2½ కోట్ల భారత తేయాకు విక్రయం

సరుకుల ఎగుమతులకు కొత్తగా అనేక వ్యాపారఒడంబడికలపై సంతకాలు

మాస్కో, ఆగస్టు 18

సోవియట్ యూనియన్, భారతదేశంనుంచి రు 2½ కోట్ల విలువగల తేయాకును కొనదలచినట్లు సోవియట్ వ్యాపార అధికారులు నేడు ఇక్కడ సూచించారు. ఇటీవల కుదిరిన భారత-సోవియట్ వ్యాపార ఒడంబడికలో ఉదహరించబడిన మొత్తానికి, దీనితో నిమిత్తం లేదు.

భారత తేయాకు మండలి (టీ బోర్డు), ఇక్కడ ఏర్పాటుచేయబడిన భారత జాతీయ ప్రదర్శనవద్ద తేయాకును ప్రదర్శించిన అద్భుత కళానైపుణ్యానికి యిదిగొప్ప విజయమని భావించబడుతున్నది. భారత తేయాకు మండలి వివాదం "స్పేహ విన్యాసం" మాస్కో ప్రజల అభిమానాలను చూరగొన్నది.

ఈ ప్రదర్శనను దర్శించినవారి సంఖ్యను బట్టి, సోవియట్ అధికారులతో సంతకాలైన కొత్త వ్యాపారఒడంబడికలనుబట్టి మాస్కోలో ఏర్పాటైన భారత ప్రదర్శన సర్వతోముఖ విజయమని భావించబడుతున్నది.

నేటితో ఆఖరైన యీ ప్రదర్శన మొత్తం 20 లక్షల పైచిలుకు దర్శించి ఉన్నారు. మాస్కోలో యింతవరకు ఏర్పాటైన ఏ విదేశ ప్రదర్శనను యింతమంది ప్రజలు దర్శించి ఉండలేదు. భారత ఆవులు వస్త్రాలు, పాదరక్షలు, పనరంగాలు, శస్త్ర పరికరాలు మొదలైన వస్తువుల నమూనాలు ఇటీవల కుదిరిన భారత సోవియట్ వ్యాపార ఒడంబడికల తోపాటు నిన్న మళ్లీ అనేక కొత్త ఒడంబడికలు సంతకాలైనాయి.

నిన్న జరిగిన ఒప్పందాలలో 10 లక్షల మీటర్లకైగా వివిధరకాల ఆవులవస్త్రాలు 140 వేల డబ్బాల తేయాకు మరియు పళ్లరసాలకు సంబంధించిన ఒప్పందం ఒకటి ఉంది. ఈ కొనుగోలు విలువ రు 20 లక్షలు

ఇంకో రు. 14 లక్షల విలువచేసే 10 లక్షల మీటర్ల జవులి వస్త్రాల సప్లయికి త్వరలో ఒడంబడిక జరుగుతుందని తెలుస్తున్నది. ఈ సంవత్సరం 50 వేల టోళ్ల పాదరక్షల సప్లయికి కుదిరిన ఒప్పందం అట్లా ఉంచి 1964 లో చేయవలసిన పాదరక్షల సప్లయిని గురించి మంత్రివర్గం జరుగుతున్నాయి.

రు. 4½ లక్షల విలువగల రత్నాలను కొనటానికిగూడా సోవియట్ యూనియన్ అంగీకరించింది. బొంబాయికి చెందిన ఒక శత్రువు మనకారాంవంద్ర యీ ప్రదర్శనలో ప్రదర్శించిన శత్రువు పామ్‌గని యూనిట్నూ సోవియట్ అధికారులకు విక్రయించింది.

కమ్యూనిస్టు దేశాలలో భారత వస్త్రాలకు గిరాకీ

మాస్కో, ఆగస్టు 18 : హంగరీ, యుగోస్లావియా, తూర్పు జర్మనీలలో భారత జవులి వస్త్రాలకు గొప్ప గిరాకీ ఉన్నదని ఆదేశాల్లో పర్యటించివచ్చిన భారతప్రభుత్వ వ్యాపార సంస్థ మేనేజర్ శ్రీ పి డి కామర్ వెల్లడించారు. ఆదేశాల్లో పర్యటించిన భారత ప్రతినిధిబృందానికి - పిరు నాయకత్వం వహించారు.

ఫ్రాన్సుకు చేనేత వస్త్రాలు : ఎగుమతికి మంచిఅవకాశాలు

కలకత్తా, ఆగస్టు 17 : ఫ్రాన్సుకు భారత చేనేత వస్త్రాల ఎగుమతులను వృద్ధి పరచటానికి మంచి అవకాశాలు కనిపిస్తున్నవి ఫ్రెంచి ప్రజల అభిరుచికి అనుగుణమైన వి రీతుల్లో అయారైన దుస్తులను (రెడీమేడ్) ఉత్పత్తిచేయటం భారత ఉత్పత్తిదారులకు సాధ్యంకాగలదని పారిస్‌లోని భారత రాయబార కార్యాలయం సూచించింది

హ్యూలే లోయలో సిరియా ఇజ్రాయిల్ ల సంఘర్షణ

అండస్, ఆగస్టు 19 ఉత్తర ఇజ్రాయిల్‌లో హ్యూలే లోయవద్ద నిన్న ఇజ్రాయిల్ సైన్యానికి, సిరియన్ సైన్యానికి కొంత సంఘర్షణ జరిగింది అంతకు ముందే సిరియా, ఇజ్రాయిల్ దురాక్రమణ బుద్ధితో వ్యవహరిస్తున్నట్లు కొన్ని ఆరోపణలుచేసింది

ఇప్పుడు ఈ లోయలో పనిచేస్తున్న ఇజ్రాయిల్ ట్రాక్టర్ డ్రైవర్లపై సిరియన్ బలాలు కాల్పులు సాగించాయని, కాని అందువల్ల ఎవరికీ అపాయం జరగలేదని ఇజ్రాయిల్ రేడియో ప్రకటించింది

ఇజ్రాయిలీ సైన్యాలు తిరిగి కాల్పులుసాగించి సిరియన్ బలగాలను చెదరగొట్టినట్లుగూడా ఈ రేడియో పేర్కొన్నది

ఇజ్రాయిల్ ఎటువంటి దూరాక్రమణకు దిగినా, దానిని తమపై దాడిగా భావిస్తుందని సిరియా రక్షణమంత్రి బ్రిగేడియర్ అబ్దుల్లా జయాదే మొన్న శనివారంనాడు ఒక ప్రకటన చేశారు.

గురువారం ఒక అరబ్బును, శుక్రవారం రాత్రి ఇంకో ఇద్దరు అరబ్బులను, వారు ఇజ్రాయిలీ సరిహద్దును అతిక్రమించి మరీ పట్టుకున్నట్లు ఇజ్రాయిల్ రక్షణశాఖ అధికారులు

గోదావరి పరదలు

భద్రాచలంలోకి నీళ్లు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి ఆగస్టు 19 నేటిఉదయం 8 గంటలకు ధవళేశ్వరంవద్ద ఆనకట్టపై గోదావరి నీటిమట్టము 10.46 అడుగులు, రైల్వే బ్రిడ్జివద్ద 56 అడుగులు ఆనకట్టపై నీటిమట్టము మరో రెండు అడుగులు పెరగుతుందని భావించబడుతున్నది నీరు పారిస్తున్నప్రాంతాలో, వరదలకు సంబంధించిన విధి నిర్వహణాధికారులను రివర్ కన్సర్వేటర్ శ్రీ ప్రెడరిక్ మోపెన్ నియమించారు

నిన్న భద్రాచలంలోకి వరదనీళ్లు వచ్చాయని, కల్యాణమంటపం కిపాయే రోడ్డు మునిగిపోయిందని తెలియవచ్చింది రాజమండ్రి, భద్రాచలంమధ్య వరదనీటిమీద రాకపోకలు నిలిపివేయబడినవి అత్యవసర పరిస్థితి నిర్వహించే వినియోగించేందుకు మోటారు లాంచీలు సిద్ధంగా వుంచబడినవి

కృష్ణానది పొంగు

విజయవాడ, ఆగస్టు 19 గత 24 గంటల్లో విజయవాడవద్ద కృష్ణానది నీటిమట్టము 16 అడుగుల పెరిగిందని అధికారిత్యా తెలిసింది నిన్న మధ్యాహ్నము 12 అడుగులున్న నీటిమట్టము నేటి మధ్యాహ్నానికి 13.6 అడుగులకు పెరిగిందని వరదల హెచ్చరిక చేయడమైనది వచ్చే 24 గంటల్లో నది మరింత పొంగుతుందని భావించవలసి కృష్ణా బ్యారేజి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె సత్యనారాయణ పి.టి.ఐ విలేకరికి తెల్పారు

ఇరాన్‌లో ముడిచమురు కోసం పరిశోధన భారత్ పాల్గొనే విషయమై పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 ఇరాన్‌లో ముడిచమురుకోసం పరిశోధన జరపటంలో భారతదేశం పాల్గొనేవిషయం పరిశీలనలో ఉన్నదనీ, అయితే ఈ సందర్భంలో ఇంతవరకూ ఆదేశంతో ఏమీ ఒప్పందం చేసుకునే విషయమైనట్టి నిర్ణయం జరుగలేదనీ గమనకాంశంమంత్రి శ్రీ ఎ వి. అంగేరేవ్ ఈవేళ రాజ్యసభలో తెల్పారు

శ్రీ కె. సి. రఘువీరారెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ, సైనిర్లక్ష్యం ఎక్కి వచ్చే ముందు అర్థికవనరులు, సాంకేతిక సిబ్బంది లభ్యంకాగల అవకాశాన్ని పరిశీలించవలసిఉంటుందని మంత్రి వివరించారు

మామ్‌మతి మానెబుద్ధి కర్మాగారంలో నికిరోసిన్ గాన్పివస్త్రంగా తయారీచేసి,మరమ్మతు చేసేందుకు రు మేనియా నిపుణులబృందం ప్రస్తుతం గౌహాతిలో ఉన్నారు

కిరోసిన్ విభాగం మూలపదార్థంవల్ల, మానెబుద్ధి కర్మాగారం పాక్షికంగా మాత్రమే పని చేస్తున్నదనుల్ల మొత్తం రు 1 కోటి 80 లక్షలు నష్టం వచ్చినట్లు అంచనా వేయబడింది

గమనకాశామంత్రి శ్రీ ఎ వి. అంగేరేవ్ ఈ వేళ రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం తెల్పారు

ఈ ఏడు సెప్టెంబరు 1 వ తేదీనుంచి 1964 డిసెంబరు 31 వ తేదీలోగా గుజరాత్‌లో పూడు పైప్‌లైన్లు ఆంధ్రప్రదేశ్ వాయువుకోసం, ఒకటి ఘడిసమురుకోసం, మరొకటి తయారైన సరుకులకోసం మొత్తం నలుగు పైప్‌లైన్లు వేయటం జరుగుతుందని ఈ వేళ రాజ్యసభలో ప్రకటించారు.

ఈ పైప్‌లైన్లు వేయడానికి ఇటాలియన్ కంపెనీ స్నాంపోగెట్టితో కాంట్రాక్టు కుదుర్చుకొనటం జరిగింది



రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి ఈమధ్యను కర్నూలులో భాస్కర్‌నగర్ కాలనికి ప్రారంభోత్సవం చేశారు.

పరిషత్ ఉద్యోగుల కాలనీ

మంత్రి శ్రీరామచంద్రారెడ్డిచే ప్రారంభోత్సవం

కర్నూలు, ఆగస్టు 19 కర్నూలుజిల్లా పరిషత్ ఉద్యోగులకై నిర్మించిన 'భాస్కర్ కాలనీ'కి రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి గత మంగళవారం ప్రారంభోత్సవం చేశారు

అంతకుముందు, తక్కువ ఆదాయవర్గం ఉద్యోగులకి గృహనిర్మాణ సహకార శ్రీంద 'సి. క్యాంపులో 5.5 ఎకరాల స్థలంలో 63 గృహాలతో నిర్మించబడిన "శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి నగర్ కాలనీ"కి మంత్రి శ్రీరామచంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె విజయభాస్కర్ రెడ్డి పేట నిర్మించిన 'భాస్కర్‌కాలనీ'లో 43 గృహాలు నిర్మించబడినవి

ఈ సందర్భంగా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, తక్కువ ఆదాయవర్గం వారికి గృహనిర్మాణ సహకార శ్రీంద జిల్లా పరిషత్ ఉద్యోగులకు గృహవసతులను కల్పించడము మంచిదేనని, అయితే ఇతరశాఖల ఉద్యోగులకుకూడా గృహవసతులు కల్పించవలేనుకుంటు కృషి చేయాలని అన్నారు ఉద్యోగులకు గృహవసతులు కల్పించడంతోపాటు, ప్రతిపట్టణంలోనూ సహకార సంఘాల ద్వారా సరసమైన ధరలకు ఆహారధాన్యాలు సరఫరాచేయడం జరుగుతున్నదని, ధరలు పెరగకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధరలు నిర్ణయించడం జరుగుతున్నదని, ధరలు పెరగకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధరలు నిర్ణయించడం జరుగుతున్నదని, ధరలు పెరగకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధరలు నిర్ణయించడం జరుగుతున్నదని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జిల్లా పరిషత్ తలపెట్టిన ప్రతి కార్యక్రమం పాలా సక్సెస్‌గా అమలు జరుగుతున్నదని తెల్పారు రైల్వేస్టేషన్లు 4½ లక్షలను జిల్లాపరిషత్తు త్వరగా ఆప్రమత్తం చేయాలని మంత్రిగారు

ఆ తరువాత జిల్లా సహకార సంఘాల కార్యాలయాధికారి శ్రీ జి కృష్ణమూర్తి ప్రసంగం చెబుతూ, భాస్కర్ కాలనీ ప్రతి గృహానికి దాదాపు రు 7 వేలు ఆస్తిగా యివ్వబడినదని, ఈ మొత్తాన్ని 30 వత్తులుగా కిట్టాలని నిర్ణయించబడినదని తెల్పారు. తర్వాత మంత్రిగారి గౌరవార్థం విందు జరిగినది.

22 న ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆగస్టు 23 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి హాజరుగావడానికి 22 వ విమానంలో ఢిల్లీ వెడుతున్నారు మధ్యాహ్న ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ గూడా అదే విమానంలో ఢిల్లీ వెడుతున్నారు

చేతివృత్తి శ్రామికులకు కనీస వేతనాలు

—మండలి సిఫార్సు

('ఆంధ్రపత్రిక' విలేఖరి) హైదరాబాదు, ఆగస్టు 18

చేతివృత్తుల పరిశ్రమలలో పనిచేసేవారి స్థితిగతుల పరిశీలించి, వీలయినంతోట్లవారికి కనీస జీతాలు నిర్ణయించవలసిరావాలని అఖిలభారత చేతివృత్తుల మండలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేసింది.

ఈ సమావేశం నేటితో ముగిసింది తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో చేతివృత్తుల అభివృద్ధిని సమీక్షించి ది. శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షత వహించింది ముఖ్యమయిన సిఫార్సులు ఇవి

ఆంధ్ర, మద్రాసు, పంజాబ్, మైసూర్, యు పి లలో చేతివృత్తులు అభివృద్ధి చెందాయి కాని అస్సాం, ఒరిస్సా, మహారాష్ట్ర, వెనుకబడి వున్నవి అభివృద్ధికి ఉద్యోగులను తరుచు మారిచేయడం, పరిపాలనలో జాప్యం, మూలంగా అభివృద్ధి మందగించి సాగింది

చేతివృత్తుల పనివారికి సరియైన పరిస్థితులు, ఉద్యోగపరిస్థితులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించాలి పనిచేసే చోటు, పురుడి ఇల్లు, రెండూ ఒకటే అయివున్న పనిదగ్గరా బోలెడు సమస్య అటవంటి పరిస్థితులు మెరుగుపరిచే కార్యక్రమం చేపట్టాలి పారిశ్రామికవాడల కార్యక్రమం క్రింద కొన్ని ప్రాంతాలను చేతివృత్తుల పరిశ్రమలకు కేటాయించాలి

పనిచేసేవారికి మేలురకం సామగ్రి, పరికరాలు సమకూర్చేయాలి సహకార సంఘాలు ఏర్పరచి మధ్యదళారీలను వాటిద్వారా న్యాయమైన ధరలకు పంపిణీచేయాలి

ఏటా ఒకసారయినా ఈ మండలి సిఫార్సులు చేస్తుంది. అందులో క్రొత్తవస్తువులు ప్రవేశపెట్టాలి

ఒంగోలుతోలుతో ఇతర లోహాలతో తయారు చేసే అలంకరణా ప్రదర్శన ఒకటి, 14 క్యారెట్ల బంగారంగల ప్రదర్శన ఒకటి, ఈ మండలి త్వరలో నిర్వహించనున్నది స్వర్ణకారులు ప్రత్యామ్నాయ వృత్తుల అవకాశాలను చూపిస్తుంది

బొంబాయి, కలకత్తాలలో విక్రయశాలలు నెలకొల్పే ఆలోచన వున్నది ఎగుమతుల విషయంలో ప్రభుత్వ ధర్మాసనగల సంస్థల సహాయం తీసుకోవాలి ప్రస్తుత ప్రణాళిక మిగతా కాలాని చేతివృత్తులకు ఎక్కువ సేవా యింపులు చేయాలి.

మంగళగిరి పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు ఆలూరి నాగేశ్వర రావు ఎన్నిక

మంగళగిరి, ఆగస్టు 19 : మంగళగిరి పంచాయతీ సమితివారు గత బుధవారంనాడు, సమితి అధ్యక్షుడు శ్రీ అళుల దర్శలింగేశ్వర రావు అధ్యక్షతన సమావేశమై, మండలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆలూరి నాగేశ్వర రావు (కాం)ను సమితి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,

అంతకు ముందులోజు జరిగిన సమితి సమావేశాలలో, గ్రామపంచాయతీ సమావేశములు సక్రమంగా జరుగుటలేదని, పరిపాలనా విధానములు సరైన మార్గంలో పోవుటకు సమితి తీర్మానించిన 27 గ్రామ పంచాయతీలను 4 మండలాలుగా విభజించి, ప్రతిపంచాయతీ సమావేశానికి విస్తరణాధికారిని వెళ్లి సమావేశంలో జరిగే ఆయా విషయాలపై వర్తిలో సహకరించాలని ఉత్తర్వులు పంపబడినట్లు వెల్లడించబడినది. ఒక్కొక్క మండలానికి ఒక విస్తరణాధికారిని నియమించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం వెంటనే అమలు జరుపబడునని వెల్లడించబడినది (స్వ.వి)

హైదరాబాదు, ఆగస్టు 19 దేవాలయాలలో విశ్వకల్యాణార్థమై ఒకమాసం రోజులుగా జరిగిన మహారుద్రాభిషేక ఉత్సవాలు ఖైరతాబాదులో ముగిసినవి ఈ ఉత్సవాలలో దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పెడి లక్ష్మయ్య ప్రభృతులు పాల్గొన్నారు వారికి దేవాదాయ శాఖాధ్యక్షుడు శ్రీ మిశ్రీలాల్, శ్రీ వల్లా వెంకటేశ్వరులు ప్రభృతులు స్వాగతమిచ్చారు.

సమిష్టి విన్యాసాలు

సమర్థిస్తూ లోక్‌సభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : ప్రధాని శ్రీ నెహ్రూ నేడు సమిష్టి విమాన శిక్షణా విన్యాసాల ప్రతిపాదనమీద లోక్‌సభలో ప్రకటనచేస్తూ, విదేశ విమానాలు శిక్షణా కార్యాలాపాల నిమిత్త మై కొద్ది వారాలపాటు భారత విన్యాసాలలో పాల్గొన్నంత మాత్రాన భారత గగన రక్షణకు భారత విమానదళపై పూర్తి బాధ్యతను వహించాలనే భారత ప్రాదేశిక వైఖరిలో స్వల్పమైన మార్పుకూడ లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని తెల్పారు

శ్రీ నెహ్రూ భూతలింగం బృందం రష్యా, జెకోస్లావాకియాల్లో జరిపిన పర్యటన గురించి కూడా ప్రస్తావించారు ఇందం మమర్చించిన వివేచికాధారా భారత వైమానిక రక్షణా విన్యాసాలను కట్టుదిట్టం చేసుకోవాలి, అవి భేరత్తి, తదితర రక్షణావరాలకు అవసరమైన మరికొని పరికరాలు భారత్‌కు లభించే అవకాశాలు భాగా ఉన్నట్లు తెలుస్తున్నదని ప్రధాని తెల్పారు.

రాష్ట్ర పరిపాలకు, సమిష్టి విన్యాసాల ఏర్పాటుకు అమెరికా, బ్రిటన్ తో చేసుకున్న వప్పందం తాలుకు ప్రధానాంశాలను గురించి తెల్పుతూ ప్రధాని సమిష్టి విన్యాసాలు జరపడం వల్ల చైనా భారత్‌పై దాడిచేసే సమయంలో అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు ఎటువంటి చర్యను తీసుకోవాలనే నియమంలేదని తెల్పారు మామూలుగా కాంట్రాక్టు రాజ్యాలమధ్య మన్నన్నాన్ధ ధోరణి సమసరించి అట్టి సందర్భంలో ఉభయ ప్రభుత్వాలు భారత గగన రక్షణకు మరికొంత సహాయం చేయవలసి వుంటుందేమో భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతాయని ప్రధాని తెల్పారు.

ఈ విన్యాసాలకు అనుమతించటంలో భారత్ తన ప్రాదేశిక విధానంనుండి తొలగిపోతున్నదనే వాదాన్ని ప్రధాని ఖండించారు. ప్రస్తుతం మనవద్ద ఉన్నతమైన ఫైటర్ విమానాలు లేవని విదేశీవిమానాల సహకారాన్ని మనవారికి శిక్షణం విమానాల్లో శిక్షణ ఎందువ్వరాదో తరుకు తెలియటంలేదని విదేశీ విమానాలు కొద్దివారాలపాటు సమిష్టి శిక్షణా వాడిపోతాయని ప్రధాని వివరించారు

నీఫా పరాజయాలపై నివేదిక

ఇంకా పరిశీలనలోవున్నట్లు రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 గతసంవత్సరం నీఫాలో సంభవించిన సైనిక పరాజయాల గురించి దర్యాప్తుచేసినవారి నివేదిక 'ఇంకా పరిశీలనలో' వున్నదని రక్షణమంత్రి శ్రీ వి కృష్ణమేనన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు.

సభలో ప్రశ్నోత్తర రాలమయం ప్రశ్న వరకూ రాకముందే సమాప్తమయింది. అందువల్ల శ్రీ ఎన్ జి రంగా ప్రభృతి ప్రతిపక్షసభ్యులు పలువురు ఇందుకుగాను అదనపుసమయం కోరారు కాని ఉపసభాపతి అందుకు అంగీకరించలేదు.

జేమ్సు మెరిడిత్‌కు బి. ఏ సర్టిఫికెట్

మిసిసిపీ విశ్వవిద్యాలయంలో మొదట్టి నీగ్రోకుపట్టం

ఆక్స్‌ఫర్డ్ (మిసిసిపీ) ఆగస్టు 18 నిరుడు నానాజాతుల మధ్య మిసిసిపీ విశ్వవిద్యాలయంలో చేరిన శ్రీ జేమ్సు మెరిడిత్ అనే నీగ్రో, ఇప్పుడు ఆ విశ్వవిద్యాలయంలో మొట్ట మొదటి నీగ్రో పట్టభద్రులుగా పట్టాపుచ్చుకున్నారు.

ఇవాళ్ల జరిగిన పాతకోత్సవానికి ఆయన తనకుమారుడితో (మూడేళ్లవాడు), తల్లిదండ్రులతో హాజరైనారు

రాజకీయశాస్త్రంలో ఆయనకు బి ఏ పట్టం లభించింది

ఆయనకి ఈ పట్టా లభించకుండా చెయ్యాలని మిసిసిపీ గవర్నరు శ్రీ రాస్ బార్నెట్ గట్టి ప్రయత్నం చేశారు గాని అది ఫలించలేదు

కాశ్మీరు పరిష్కారానికి స్వయంనిర్ణయ సూత్రం సోమాలీ ప్రధాని సలహా

కరాచీ, ఆగస్టు 18 స్వయంనిర్ణయాధికార ప్రాతిపదికపై కాశ్మీరు సమస్యకు భారత పాకిస్తాన్ పరిష్కారం చేతకాని సోమాలీ ప్రధాని శ్రీ షెర్మార్కే పాకిస్తాన్‌లో విశేషాలతో అన్నట్లు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది. మంగళవారం పాక్, సోమాలీ దేశాలకు సంబంధించిన వాణిజ్యవిషయంపై సంతకాలు జరుగుతాయని షెర్మార్కే చెప్పారు. పాకిస్తాన్ సోమాలీల్యాండ్‌కు సంపూర్ణస్వాతంత్ర్యం ఇవ్వడానికి అంగీకరించింది.

ఎల్లందువద్ద కొత్తగని ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 18 : సింగరేణి బొగ్గుగనుల అధినేత అనంతరం మేనేజరు శ్రీ ఎల్ ఆర్. శర్మ ఆదివారం ఎల్లందు బొగ్గు భూములవద్ద పాండవుల్లి ప్రాంతంలో కొత్త గనిని ప్రారంభించారు.

తృతీయ ప్రణాళిక క్రింద ఆరువేలు లోగా ఎల్లందులో ప్రారంభించే కొత్త గనుల పథకంలో ఇది 5 వ గని.

ఈ గనిలో సుమారు 500 మంది కార్మికులు పనిచేస్తారు.

స్కాట్లీలో తిరిగి భూకంపాలు

బెల్‌గ్రేడ్, ఆగస్టు 18: గతవారంలో స్కాప్జెనగరంలో అదింట నాశనమైనట్టి నేలకుంపటం కారణమయిన భూకంపం తరువాత ఇప్పటికి 328 సార్లు భూమి కంపించింది. గత 24 గంటలలో 11 సార్లు భూమి స్వల్పంగా కదిలింది

రాజధాని వార్తలు

కార్పొరేషన్‌కు ఖాళీస్థలాలు బదిలీ

ప్రభుత్వం పరిశీలన వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 16 అయిదు సంవత్సరాలకంటే ఇంట నగరాల్లోని ఖాళీ స్థలాలను కార్పొరేషన్ పరిధికు బదిలీ చేయడానికి నిబంధనేదీ ప్రభుత్వము మునిసిపల్ కార్పొరేషన్‌కు తెలియజేసింది

ఇంట నగరాల్లోని ఖాళీస్థలాలను, పారిశుద్ధ్యము మరియు స్వచ్ఛతా చర్యలు కార్పొరేషన్ చేసిన ప్రతిపాదన పరిశీలనను 1967 లో సాధారణ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వాయిదా వేసినట్లు ప్రభుత్వముద్వారా తెలుస్తున్నది పరిశ్రమలశాఖవారు స్థలాలు అడుగుతున్నారని, అదేగాక ప్రభుత్వ భవనాలకు స్థలాలు కావలసివుంటుందని కూడా ప్రభుత్వమువారు అంటున్నారు

ఆంధ్రప్రాంతములో ఖాళీస్థలాలపై అధికారమూ కొన్ని షరతులతో లోబడి పురపాలక సంఘాలకే వుంటున్నది

జీతాల బడ్జెట్టులో 10 శాతం కోత

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 18 జీతం, ప్రయాణభత్యం తదితర అర్హులకింద మేజువ్వు బడ్జెటు నిర్మయాలలో 10 శాతం కోత విధించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశమిచ్చింది

ఈ ఉత్తర్వు సమసరించి పొదుపు చర్యలు మూసివేస్తూ డి. పి. ఐ ఆదేశాలు జారీ చేశారు. సర్వీసు పోస్టీజీలుదులు స్థానిక బట్వాడాను, ఖంతిబదులు డి పి ఉత్తరాలు పాఠశాలలో విద్యుత్ వాడకంలో, పిల్లరసిమాసుల వాడకంలో పొదుపును పాటించాలని నారు మార్గదర్శకాలు

ఔషధాల ప్రాజెక్టు కార్మికుల తగాదాలు

శ్రీ గురుమూర్తికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 18 సింథెటిక్ ఔషధాల ప్రాజెక్టు కార్మికుల సమస్యలు, కార్మిక శాఖాధికారుల ముందున్న తమ వివాదాలు గురించి రాష్ట్రకార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ వి వి గురుమూర్తిని కలుసుకున్నారు

సమస్యా పరిష్కర శ్రీ జి సంజీవరెడ్డి ఎం. ఎల్. సి, సమస్యా ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి మంత్రికిచ్చిన వివరాలు మంత్రి గారిమాటలను సావధానతతో విన్నారు ఆవసరమైన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు తర్వాత సంయుక్త సమావేశం జరిగింది.

జవాన్ల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యం

రాష్ట్రప్రభుత్వ ఆదేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 18 : యుద్ధ కార్యకలాపాల్లో మరణించినవారు లేక మరణించిన వారి పిల్లలకు, వైద్యాలో అరిసిన యుద్ధంలో మరణించటం లేక అంగవైకల్యాలు కలుగుట జరిగిన వ్యక్తుల పిల్లలకు రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలో చదువుకుంటున్న వారికై వారి తల్లితండ్రులు మినహాయింపులు రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది.

తల్లితండ్రుల ఆదాయాన్నిబట్టి ప్రతిభనుబట్టి ఉపకారవేతనమిచ్చే పరీక్షలో మెరిట్ అనుకునే పిల్లలకు ఉపకారవేతనాలు మైనరు అయి యివ్వటంలో ప్రాధాన్యత విద్యాలయాలూ ప్రభుత్వం ఆదేశించింది.

సెప్టెంబరు 2 నుండి నాటకవిద్యా సప్తాహం

కార్యక్రమ రచనపూర్తి

హైదరాబాదు, ఆగస్టు 18 నాటకవిద్యా సప్తాహం రాష్ట్ర మద్యనిషేధ, ఎక్సైజు శాఖల మంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు అధ్యక్షతన సెప్టెంబరు 2 నుండి 7 వ తేదీ వరకు జరుగనున్నది. హైదరాబాదు నాటక విద్యా సంఘం ఆగస్టు 16 వ తేదీన నారాయణగూడలోని సైఎం. పి. పి భవనంలో సమావేశమై సప్తాహ కార్యక్రమ రచనను పూర్తి చేసింది.

ప్రముఖ నాటక కళాకారులు నాటక ప్రదర్శనము గురించి ప్రసంగాలిస్తారు. హైస్కూళ్లు, కాలేజి విద్యార్థుల మధ్య వేర ప్రాంతీయమైన పోటీలు జరుపుతారు. నాటకాలు ప్రదర్శిస్తారు మద్రాసులోని కళాంతరాల నాటక అకాడమీ డైరక్టర్ శ్రీ పి. పద్మశ్రీకుమారు ప్రదర్శన లిస్తారు

సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు ఎన్ నారాయణదాసు, జి మారుతీరావు, పి. వి ఆర్ కృష్ణారావు, డా వి రుక్మాంగదరావు, శ్రీ ఎస్ మన్నారావు, కె. రామారావు, మిస్. కె. రాజామణి ప్రభృతులు ఉన్నారు.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 18 : శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు క్రమంగా ఆరోగ్యాన్ని పొందుతున్నారు నిన్న శేవి పోషాలో కూర్చుని బందుమిత్రులతో మాట్లాడారు ఇవ్వాళ వారి ఆరోగ్యం బాగావున్నది.

వచ్చే సంవత్సరము ఇంటి కప్పు పెంకులతో నిర్మించబడునా ?



ఇపుడా ! మంచి వ్యవసాయదారుడు ముందువచ్చు వరిస్థితులు బాగుండుటకై పని చేయుచు తన భూమిని సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచుకొంటాడు. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో సమృద్ధి మున్నవారు అతడు మంచి విత్తనములను వాడ గలడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు. రేలీస్ వారిచే తయారు చేయబడినవి, వాడగలడు. రేలీస్ "చెట్టు బ్రాండ్" ఎరువులు ఎంతో సమృద్ధమైనవి, ఎంతో సులభముగా దొరకును ఎల్లప్పుడు రేలీస్‌వారి ప్రతినిధి సహాయ పడుటకు సిద్ధముగా నున్నారు !

RALLIS TREE BRAND FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్

భారతదేశ మంతటా

RPV-45 TEL

[బ్రిటన్‌లోని బర్మింగ్‌హాం రైలుస్టేషనువద్ద సంచార తపాలారైలుపెట్టె దోపిడి జరిగింది. 30 మంది దుండగులు తెల్లవారుజామున ఈ రైలును నిలిపి సుమారు 10 లక్షలపౌనులు లూటీచేశారని అంచనా దోపిడి అనంతరం పోలీసులు తపాలారైలుపెట్టెను తనిఖీచేశారు. యు పి ఐ]

బ్రిటన్ తపాలబండి దోపిడి

దొంగల రహస్యగృహం ఆచూకీ

లండన్, ఆగస్టు 13 ఇటీవల రైలు బండిని ఆపి దోచుకున్న దొంగల మూకా రహస్య స్థావరం వోక్లే గ్రామంవద్ద ఉన్నట్లు పోలీసులు నేడు ప్రకటించారు

ఈ గ్రామం దోపిడి జరిగిన ప్రాంతానికి సుమారు 18 మైళ్ళ దూరంలో ఉన్నది. సౌథింగ్‌టోన్ సైడింగ్ గ్రామసీమలో మొయిలోర్డ్డుకు దూరంగాఉన్న ఒక వ్యవసాయ క్షేత్రగృహంమీద అపరాధ పరిశోధకులు హఠాత్తుగా దాడి జరిపారు అది ఇటుకతో నిర్మించబడినది ఇళ్ళు, కిటికీలు మూసి ఉన్నాయి లోపల అపార పదార్థాల విత్తులు ఉన్నాయి. ఈ కొన్ని లారీ టపా సంచులతో ఆ ఇంటి తర్వాత ఒక లారీ, రెండు కార్లు, కనిపించాయి గానీ, దొంగలు 25 లక్షల విలువగల బ్యాంకు నోట్లు తీసుకుని పారిపోయి తప్పించుకున్నట్లైంది

ఈస్ట్‌కాట్‌లాండ్ యార్డ్ డిప్యూటీ కమాండర్ శ్రీ జార్జి బోథెల్ వైతికా విలేకరులతో మాట్లాడుతూ, దొంగలు చిక్కులో పడిపోయారని, ఇక ఇప్పుడు వారు తమవద్ద ఉన్న బ్యాంకు నోట్లను తగులబెట్టటమో, పాతిపెట్టటమో తప్ప మరేమీ చేయలేరని తెల్పారు.

దుండగులచేతిలో దెబ్బలుతిన్న రైలు డ్రైవర్ జాక్‌మిల్స్ [యు పి ఐ]

రాష్ట్రవార్తలు

వృక్షశాస్త్ర విభాగం భవనాలు

గవర్నర్ చే ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 17 : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవరణలో వృక్షశాస్త్ర విభాగం భవనాలకు విశ్వ విద్యాలయ అధ్యక్షులు జనరల్ శ్రీ ఎస్ ఎం శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేశారు

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా ఎ ఎల్ నారాయణ, 1937లో వృక్షశాస్త్ర విభాగం ప్రారంభించబడినప్పటి నుండి అది ఎలా వృద్ధి పొందుతూ వచ్చింది వివరించారు ఈ విభాగానికి విశ్వవిద్యాలయ విరాళాల సంఘం రు 2 1 లక్షలు గ్రాంటు ఇచ్చిందని దీనికి తోడుగా విశ్వవిద్యాలయం రు. 1 05 లక్షలు భవనాల నిర్మాణానికి ఇచ్చిందని చెప్పారు

జనరల్ శ్రీ నాథ్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం సంప్రదాయాలు ప్రశస్తమైనవని, వృక్ష శాస్త్ర విభాగము, పరిశోధనల విషయంలో మంచి పేరు సంపాదించుకున్నదని అన్నారు

అనకాపల్లి ప్రాంతంలో వర్షాభావం

మంగళగిరి చుట్టుపట్ల పరిశ్రమలు ఆలస్యం

అనకాపల్లి, ఆగస్టు 17 అనకాపల్లి ప్రాంతంలో ఒక్కసారే వాతావర్షం పడలేదు. గత మూడు వారంలో జల్లులు పడ్డా—వారుమళ్ళు మాడిపోతున్నాయి వర్షాలు లేకపోతే కారదానది కూడా ఎండిపోతుంది ఈ ప్రాంతంలో జలధారల మరమ్మత్తు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించవలసి వుంటుంది

మంగళగిరిమండలి ఆంధ్రపత్రిక విలేకరి యిలా వ్రాశారు మంగళగిరిలోను, పరిసర ప్రాంతాలలోనూ వర్షములు లేవి కారణాన పరిశ్రమలు ఆలస్యంగా వేయడమైనదని. ఇందువల్ల పంట కూడా తక్కువ దిగుబడి అవుతుందని రైతులు చెబుతున్నారు

రెడ్‌క్రాస్ కార్యకర్తలకు మెరిట్ సర్టిఫికేట్లు

(స్వ కి యు పి లేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 17 : స్థానిక రెడ్‌క్రాస్ సంఘ కార్యకర్తలకు, వారుచేసిన కృషికి చిహ్నంగా మెరిట్ సర్టిఫికేట్లను గవర్నర్ జనరల్ శ్రీ ఎస్ ఎం శ్రీనాథ్ మొన్న ప్రదానంచేశారు. శ్రీమతి రావ్, శ్రీమతి భావంకర్, శ్రీ ఎస్. ఐ. నరసింగరావు, శ్రీ కె. రామకృష్ణ, శ్రీ పి. జి. శంకరశాస్త్రిగార్లు సర్టిఫికేట్లను పొందారు రెడ్‌క్రాస్ సంఘం జిల్లా బ్రాంచి గౌరవ కార్యదర్శి శ్రీ బి. వి. శ్రీనివాసరావు ఈనెల 8 రాజభవనంలో రజత పతకాన్ని పొందారు.

నెల్లూరు రోటరీక్లబ్ సమావేశము

నెల్లూరు ఆగస్టు 17 స్థానిక రోటరీ క్లబ్ వారాంతపు సమావేశము డా పి సి రెడ్డి అధ్యక్షతన జరిగినది "నేటి జీవితాంశాలు" అన్న విషయంపై శ్రీ దర్భా వెంకటకృష్ణమూర్తి ప్రసంగించారు కార్యదర్శి శ్రీ కె క్రిష్ణారెడ్డి క్లబ్ కార్యకలాపాలను వివరించే వివేదికను సమర్పించారు లాయరియన్ శ్రీ పి రామకృష్ణ వందనసమర్పణచేశారు (స్వ వి)

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తెప్ప ఉత్సవాలు

తిరుత్తణి, ఆగస్టు 18 ఇక్కడ వల్లీదేవసేనాంబ సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పాలుపరి ఆడి కృత్తిక తెప్ప ఉత్సవాలు ఈనెల 12 నుండి 14 వ తేదీవరకు వైభవంగా జరిగాయి 4 లక్షల మంది యాత్రికులు వచ్చారు 70 వేలమంది స్త్రీ పురుషులు వ్రాంకావదులు తెప్పి స్వామివారికి సమర్పించారు

ఈ ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక సంచారతి యూనియన్ కౌన్సిల్ వారు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మించిన వస్తు ప్రదర్శనకు తిరువళ్ళూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసు శ్రీ టి ఆర్ దొరరాజు ప్రారంభోత్సవం చేశారు కేంద్రప్రభుత్వ ప్రచారశాఖకు చెందిన శ్రీ ఎం ఆర్ నారాయణ మాలయ ప్రాంత సరిహద్దులు, భారత గస్తీదళ చిత్రాలు, రక్షణ కార్యక్రమాల మూవీటోన్ ఫిల్మును ప్రదర్శించారు స్వ. వి

శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవములు

కడప, ఆగస్టు 13 శ్రీ రాఘవేంద్ర స్వామి (మంత్రాలయం) ఆరాధనోత్సవములు ఈనెల 6 నుండి 8 వ తేదీ వరకు మూన్నాళ్ళు ఇక్కడి మఠములో జరుపబడినవి మూడు రోజులూ బ్రాహ్మణ సంతర్పణ జరిగినది శ్రీయుతులు వై వరదయ్యాచార్, కిష్టాచార్, వరసింహాచార్, మధ్వమునిఆచార్, పురుషోత్తమాచార్ ప్రభృతులు స్వామిజీ జీవితమును గూర్చి ఉపన్యసించారు ఆఖరు రోజున శ్రీ రాఘవేంద్రస్వామి పటమును మేళ తాళములతోను, వేద ప్రవచనములతోను, పుర వీధులగుండా ఊరేగించారు అంతకుముందు స్థానిక మఠ కార్యకలాపాలను వివరించే వివేదికను డా వి రాఘవేంద్రరావు సమర్పించారు శ్రీ గురురాజ సేవా సంఘం, అదాయ వ్యయ పట్టీకను శ్రీ రంగ విఠల్‌రావు సమర్పించారు డా వి రాఘవేంద్రరావు, శ్రీ వి రంగవిఠల్, శ్రీ ఎస్ శ్రీనివాసరావుగారు ఈ ఆరాధనోత్సవాలను నిర్వహించారు

గుడివాడలో చెక్కెర బ్లాక్ మార్కెట్

ప్రజల అగచాట్లు

గుడివాడ ఆగస్టు 18 ఇక్కడ కాఫీ హోటళ్ళవారు బ్లాక్‌మార్కెట్‌లో మణుగు రు 27 లక్ష 28లం చొప్పున చెక్కెరకొని వ్యాపారు సాగిస్తున్నట్టు తెలుస్తోంది పంచదార లేక ప్రజలు బాధపడుతూంటే బ్లాక్ మార్కెట్‌లో ఈ పంచదార ఎలా లభ్యమవుతోందని కొందరు వాపోతున్నారు

పట్టణంలో గుర్తుకార్డులవారికి 5 గురు కుటుంబములకల కుటుంబానికి 10 దివములకు ఒక కిలో చొప్పున చెక్కెర యివ్వడానికి అధికారులు నిర్ణయించారు కాని ఈనెల మొదటి వారం గడిచినా, యింతవరకు కుటుంబానికి కిలో చొప్పున చెక్కెర మాత్రమే వచ్చింది ఇతరులకు 250 బస్తాల చెక్కెర మాత్రమే వచ్చిందని, అందులో 100 బస్తాలు గుడివాడనుట కానికి, మిగిలిన 150 బస్తాల చెక్కెర గ్రామాలకు, కాఫీ హోటళ్ళకు, మిఠాయి కొట్లకు కేటాయించడం జరిగిందని చెబుతున్నారు (స్వ వి)

కృష్ణా జిల్లాలో గ్రామీణ సేవాదళం

విజయవాడ, ఆగస్టు 16 కృష్ణా జిల్లాలో గత జూన్ నెలాఖరువరకు 53064 గురు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళంలో చేరారు వీరిలో స్త్రీలు 4363 మంది. జిల్లాలోని రక్షణ లేబర్ బ్యాంకు సభ్యులు జూన్ నెలాఖరుకు రు 30177 ఇ విలువగల కాయ కష్టాన్ని ఉచితంగా చేశారు దీనితోడు రు 6517 లొక్కాన్ని రక్షణవిధిగా కూడా వీరు సమర్పించారు (స్వ. వి)

లక్కవరపుకోటలో కుట్టుపని కేంద్రం

లక్కవరపుకోట, ఆగస్టు 18 : లక్కవరపుకోట పంచాయతీ మితివారు, స్థానిక మహిళామండలి ఆధ్వర్యాన నిర్వాట చేసిన కుట్టుపని కేంద్రాని శనివారం 13 వ తారీఖు సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటరావు ప్రారంభోత్సవం చేశారు బ్యాకుముఖ్యులు సేవిక, గ్రామసేవిక, పెద్ద విజటరు, మహిళామండలి అధ్యక్షురాలు ఉపన్యసించారు మహిళామండలి కార్యదర్శి, కుట్టుపనికేంద్ర స్థాపనకుతోడ్పడిన సమితి అధ్యక్షుని, సిబ్బంది కృషిని అభినందించారు

గుడివాడలో మంచినీటి సరఫరా సమగ్రపథకం

ప్రభుత్వ అమోదం : 2 పంపులకు ప్రారంభోత్సవం

గుడివాడ, ఆగస్టు 17 పురపాలకసంఘం వారు రు 8 వేల ఖర్చుతో 10 వ, 11 వ వార్డులలో వేసిన రెండు మంచినీటి పంపులకు మున్సిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య మొన్న ప్రారంభోత్సవంచేశారు పట్టణములో పూర్తిగా మంచినీటిని సరఫరాచేసే పథకానికి రు 28 లక్షలు ఖర్చులు అవుతుందనీ, ఇందులో రు 13 లక్షలపథకము అమలుజరుగుతున్నదనీ, మిగతా రు 15 లక్షల పథకాన్ని కూడా వెంటనే అమలు జరుపవలెనని మున్సిపాలిటీకోరిక మన్నించి త్వరలోనే సమగ్ర మంచినీటి సరఫరా పథకాన్ని అమలు జరుపుటకు ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ కోగంటి రాజబాబయ్య చెప్పారు. (స్వ. వి.)

ప్రజలకు సైనిక శిక్షణ ఇవ్వాలి

వెంకటాచలం సమితి తీర్మానాలు

నెల్లూరు, ఆగస్టు 17 వెంకటాచలం పంచాయతీ సమితి సన్న సమావేశమై, 21-30 వండ్ల మధ్య వయస్కులకు ప్రజలందరికి వెంటనే సైనికశిక్షణ యివ్వాలని కోరుతూ తీర్మానించింది రామన్న రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూను, బిల్లును ఉపసంహరించుకోవలసింది గా సమితి సమావేశం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది నిర్బంధ డిపాజిట్ పథకంమండి రైతులను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది సమావేశానికి శ్రీ ఆర్ దశరథ రామిరెడ్డి అధ్యక్షత వహించారు 27 మంది సభ్యులు హాజరయ్యారు

గుడివాడ కళాశాలలో నిర్బంధ సైనిక శిక్షణ

గుడివాడ, ఆగస్టు 18 స్థానిక ఎ. ఎస్. ఆర్. కళాశాలలో నిర్బంధ సైనిక శిక్షణ కార్యక్రమానికి మొన్న రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ డి సుబ్బరాయుడు ప్రారంభోత్సవం చేశారు.

నెహ్రూ విగ్రహ ప్రతిష్ఠాపన

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శ్రీ పెరుగుమాల క్రిష్ణమ్మగారి వత్రంవద్ద పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు శ్రీ నెహ్రూ విగ్రహ ప్రతిష్ఠాపన గావించారు మున్సిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య పతాకోత్సవం జరిపారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి భూలా దుర్గా, ఈ క్షిష్ట పరిస్థితులలో ప్రజలంతా నెహ్రూ అడుగుజాడలో నడవాలని ఉద్బోధించారు. (స్వ వి)

వియ్యమ్మపేట సమితి ఆఫీసు భవనాలు

శ్రీ రాజా సాగి సీతారామరాజుచే శంకుస్థాపన

విశాఖపట్టణం, ఆగస్టు 15 శ్రీ రాజా సాగి సీతారామరాజు, విశాఖపట్టణంజిల్లా పరిషత్తు అధ్యక్షులు నిన్నటిదినం వియ్యమ్మపేట పంచాయతీ సమితి ఆఫీసు భవనములకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఐ. విద్యాసాగరు అధ్యక్షత వహించారు. వియ్యమ్మపేట పంచాయతీ సమితి కార్యాలయములపురోగమనము కు కలెక్టరు తమ సంతృప్తిని వెలిబుచ్చారు. దేశము అత్యవసర పరిస్థితులలో వున్న సమయంలో—భవనముల నిర్మాణమునకు ప్రభుత్వము దగ్గరనుంచి ధనము దొరకటం శ్రీ సీతారామరాజుగారి కృషివల్లనేనని అయన ఒక్కనెలలో ఈ కార్యము సాధించగలిగారని అన్నారు శ్రీ సీతారామరాజు ఆఫీసు భవనములకూ సమితికి 10 శరముల స్థలమూ, రూ 10,000/ నగదూ విరాళమిచ్చిన శ్రీ పులిబాబు ఆప్పన్న ఔదార్యమును ప్రశంసించారు

సమితి తరఫున సంతృప్తి కరంగా కార్యకలాపములు సాగిస్తున్నందుకు అధ్యక్షులూ సభ్యులూ అభినందించారు. (స్వ వి.)

ఆకస్మిక దాడుల నుండి రక్షణ

పరిశీలక కేంద్రాల ఏర్పాటుకు సూచన

కువైట్, ఆగస్టు 18 ఆకస్మికపు దాడులనుండి రక్షణ పొందేందుకు ప్రాథమిక పరిశీలక కేంద్రాల ఏర్పాటు మూడేండ్లక్రిందటే వాటిని నిర్మించవలసి అమెరికాకు చెందిన జర్మనీ సూచించిందని విన్న ఇక్కడ విదేశాంతశాఖ కార్యాలయం ప్రకటించింది.

ప్రాథమిక కూటాల మధ్యగల ఉద్రిక్తత అసంతృప్తిమొదలైనదేనని సైనిక విషయాలపై రష్యాతో సంప్రతింపులు జరుపడానికి ముందు పాశ్చాత్య మిత్రదేశాలను సంప్రతించాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భావించినదని ఆ ప్రతినిధి తెల్పారు

ఆమ్మాన్, ఆగస్టు 18 భారత ప్రతినిధులకు 50 మిలియనుల దీనార్ ఋణమును యివ్వేందుకు కువైట్ ప్రభుత్వము అంగీకరించిన్న వార్తలు ఉద్ధ అబద్ధాలని అండమాన్ రేడియో విన్న ప్రకటించింది.

సెప్టెంబర్ ఒకటినుండి కువైట్ ప్రజలు, విదేశాలలోని తమ నిధులను వినియోగించుకోవచ్చునని అధికార ప్రకటనలో తెలియజేయబడినది.

చేతి పనులు

ఈ క్రిందివన్నీ అతి చౌకగా, సులువుగా, మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు చేతిపనులు అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి మీకు ఉపయోగించేవి ఎన్నో ఉన్నాయి.

పరిమళాలు :	దంత రక్షణ :	రోగ నిరోధకత :
గులాబి అత్తరు	చిగుళ్ళ రక్తం కట్టేవి	శరీర వాపులు
మల్లెల అత్తరు	దుర్వాసనలేని	జలోదరము
అన్ని అత్తర్లు	వంట పొడుకి	గుండె జబ్బులకు
అన్ని పెంట్లు	దంతాల గట్టికి	రక్త పోటుకు
అగరు అగరు	పొడరు, పేస్టులు	జ్వరం, రొంప
తల నూనెలు	పళ్ళపానికి	అతి మూత్రం
పలవ నిమ్మనూనె	శరీర తేమప్పుకి	అజీర్ణం
గులాబి నీళ్ళు	శిరోజాలు పెంచేవి	తల, వడలు వాపులు
పౌడర్లు	పెదిమల రంగు	మూల శంకకు
అగరవత్తులు	పొడర్లు, స్నోలు	కడుపు వాపుకి
ఆరోగ్య పాకాలు :	వివిధ సబ్బులు	మలబద్ధం
ఆకలి పుట్టించేవి	మొటిమలకు	శరీర పుష్టికి
వాతప్రకోపాలకు	తామర, శోభికి	విషాల విరుగుళ్ళు
రక్త వృద్ధికి	తాంబూల మాత్రలు	నేలు కాటుకు
మంచి బలానికి	అయిన్ క్రీంలు	పాము కాటుకు
రత్నపురుష	వార్నీషులు	నల్లి, చీమ నివారుకు
షర్బతులు	దీపావళి సరుకులు	ఇంకా ఎన్నో

ఈ పై వన్నీ, యింకా ఎన్నో రకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన ఎ యస్ మూర్తి, ఎం ఏ, ధర రూ 3-50. పోస్టు ఖర్చు ఉచితం మీరు అశ్రద్ధచేస్తే మరి పోగలదు. దేశసేవ ప్రమరణాలు, వీలు రు (ఆంధ్ర)కు వ్రాస్తే వి పి పోస్టు ద్వారా మీకూ పంపబడును.

SWASTIK

చైనాకు రష్యానుంచి సమూనా అణుబాంబులు

పాశ్చాత్యవర్గాల ఆశ్చర్యం

లండన్, ఆగస్టు 18 సమూనా అణుబాంబులను, అణుశక్తి సామగ్రిని, సాంకేతిక రహస్యాలను సమకూర్చడంద్వారా చైనా అణుశక్తి రాజ్యంగా రూపొందడానికి సహాయపడినదని పెకింగ్‌చేసిన ఆరోపణ పాశ్చాత్యపరిశీలకులకు దిగ్భ్రాంతి కలిగించింది సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అటువంటిపోటీ యిచ్చారు ఆవేదే గిరిని ఆశ్చర్య పరిచినట్లుగా చేస్తున్నది

చైనా అణుశక్తి రాజ్యంగా వెలుగులోకి వచ్చడానికి సహాయాన్ని రష్యా 1957 లో వాగ్దానం చేసిందట

1956 లో హంగరీ విప్లవం జరిగినప్పుడు కమ్యూనిస్టు ప్రపంచంపై ఆధిపత్యానికి కృషి జరిపిన సందర్భంలో చైనా సహాయం కోరినట్టు అట్టి ప్రతిపాదనచేసినది

బెర్లిన్‌పై కొత్త ఒడంబడిక జరగాలని క్రుశ్చేవ్ వాదించకు పాశ్చాత్యరాజ్యాలు విఫలగలిగిన మీదట 1959 లో అణుశక్తి సహాయాన్ని రష్యా నిలిపివేసిందని చైనా ప్రకటించి ది

ఇనుపగని కార్మికుల సంక్షేమ సెస్ చట్టం

అమలు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 1961 ఇనుపగనుల కార్మిక సంక్షేమ సెస్ చట్టాన్ని వివిధ రాష్ట్రాలలో విభిన్నతేదీలనుంచి అమలు జరిపేందుకు కేంద్రప్రభుత్వానికి అధికారం ఇచ్చే ఒక బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

రాజ్యసభ ఈవారికే ఆమోదించిన ఈబిల్లు చట్టం ప్రకారం అన్నివర్గాలవారు న్యాయంగా పాల్గొనేందుకు అయితే దీని అమలు విభిన్నతేదీలనుంచి ప్రారంభంకావాలనీ, బలవంతులైన మిల్లు యజమానులు చట్టానికి అవరోధాలు కల్పించకుండా ప్రభుత్వం జాగ్రత్తపడాలనీ వారు విజ్ఞప్తిచేశారు

ప్రస్తుతానికి ఈ బిల్లు గోవా, ఒరిస్సా రాష్ట్రాలకు వర్తించదు ఉపమంత్రి శ్రీ ఆర్ కె మాలియా మాట్లాడుతూ, గోవాలోని ఇనుపగనుల పరిస్థితులు దేశంలోని ఇతర ప్రాంతాలలోని పరిస్థితులకంటె భిన్నంగా ఉన్నాయన్నారు గోవాలో ఈ శాసనాన్ని అమలుచేయడానికి 'పరిపాలన సంబంధమైన చిక్కులు" కూడా కొన్ని ఉన్నాయన్నారు. ఒరిస్సాలో ఇలాంటి చట్టమే ఒకటి వ్యాయ

ఉత్తరబోర్నియోలో జనవాక్యం

పరిశీలకులపై వివరణ

లండన్, ఆగస్టు 18 మలేషియా సమాఖ్యలో చేరడం విషయంలో ఉత్తర బోర్నియో, సారవాక్‌లలో సమితి పరిశీలకులు ప్రజాభీప్సం తెలుసుకొనేటప్పుడు మొన్నటి మనిలా ఒడంబడికపై సంతకాలు చేసిన మూడు రాజ్యాలనుంచి ఇద్దరేసి కన్నా ఒక్కొక్క పరి లక్షదుత్తళ్ళి చేసేందుకు వీలు మూసబడగలదని కామన్‌వెల్త్ సంబంధాల కార్యాలయం నిన్న ప్రకటించింది

పోలైబ్యాంకువ్యవహారం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 పోలైపెంట్రల్‌బ్యాంకులో డిపాజిట్లు చేసుకున్నవారికి సత్వరం సొమ్ము వెల్లడిచేయటానికి వర్తకవ్యవస్థలు జరుపుతున్నాయని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు

1963 జూన్ 30 వరకు, డిపాజిట్లు చేసుకున్నవారికి వెల్లించిన సొమ్ము రు 460 33 లక్షలని వారు తెలిపారు పంకు రద్దు చేయబడినాక మిగతా సొమ్ము రు 13 14 లక్షలని వారు చెప్పారు

ఓ గురికి మరణశిక్ష

టెహరాన్, ఆగస్టు 18 ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 5న జరిగిన అల్లర్లకు నాయకత్వం వహించిన 5 మందికి సైనిక న్యాయస్థానం మరణశిక్ష విధించింది ఒకరికి జీవితఖైదు, మరో 10 మందికి 5మండి 15 వండ్లలోపు జైలుశిక్షలు విధి పడినవి

ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లలో 100మంది చనిపోయారు 200 మంది గాయపడ్డారు 500మంది అరెస్టు చేయబడినారు

దక్షిణ వియత్నాంలో కాథలిక్-బౌద్ధ వివాదాలు

పోప్ ఆందోళన: శాంతికి విజ్ఞప్తి

వాటికన్ ఆగస్టు 18 దక్షిణ వియత్నాంలో కాథలిక్కుల నాయకత్వంలోని ప్రభుత్వం మత వివక్షతతో వ్యవహరిస్తున్నందుకు నిరసనగా 5 మంది బౌద్ధులు ఆత్మ బలిదానం చేశారు ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా పరిస్థితులు మాడవలసిందని పోప్ పాల్ వియత్నామ్ అధ్యక్షుడు శ్రీ దియమ్‌కు దౌత్యవర్గాలద్వారా విజ్ఞప్తిచేసినట్లు వాటికన్ అభిజ్ఞ వర్గాలవారు తెల్పారు,

దేశంలో పరిస్థితులలో మారిన మత సమస్యను పరిష్కరించుకోవడ పట్ల ప్రభుత్వం నిర్నత్యంగా వుంటున్నందుకు నిరసనగా బ్యూయూనివర్సిటి పౌరులు 40 మంది రాజీనామాలు ఇచ్చివేశారు.

భద్రతామండలి సభ్యత్వం పెంపు

ఫ్రాన్సు సూచన

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, ఆగస్టు 17 భద్రతామండలిలో సమ ప్రాతినిధ్య పద్ధతి సమిత్రం మరి రెండు రాజ్యాలను, ముఖ్యంగా ఆఫ్రికాఖండంనుంచి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితికి ఫ్రాన్సు సూచించింది.

సమితి ప్రణాళిక సవరణలపై అభిప్రాయాలు కోరగా ఫ్రాన్సుపై ప్రతిపాదనను ఆందజేసింది

ప్రణాళికపునర్విమర్శ యూనికి సుపరిపాలన ఇరుపక్షం సంబంధించిన అగత్యం మేమ లేదన్నది

సమితికి చెందిన ఆర్థిక, సాంఘిక సంఘంలో మరి ఆరు రాజ్యాలకు ప్రాతినిధ్యం వుండాలనికూడా కోరింది

దక్షిణ వియత్నాంలో కాథలిక్-బౌద్ధ వివాదాలు

పోప్ ఆందోళన: శాంతికి విజ్ఞప్తి

వాటికన్ ఆగస్టు 18 దక్షిణ వియత్నాంలో కథలిక్కుల నాయకత్వంలోని ప్రభుత్వం మత వివక్షతతో వ్యవహరిస్తున్నందుకు నిరసనగా 5 మంది బౌద్ధులు ఆత్మ బలిదానం చేశారు ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా పరిస్థితులు మాడవలసిందని పోప్ పాల్ వియత్నామ్ అధ్యక్షుడు శ్రీ దియమ్‌కు దౌత్యవర్గాలద్వారా విజ్ఞప్తిచేసినట్లు వాటికన్ అభిజ్ఞ వర్గాలవారు తెల్పారు,

దేశంలో పరిస్థితులలో మారిన మత సమస్యను పరిష్కరించుకోవడ పట్ల ప్రభుత్వం నిర్నత్యంగా వుంటున్నందుకు నిరసనగా బ్యూయూనివర్సిటి పౌరులు 40 మంది రాజీనామాలు ఇచ్చివేశారు.

హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ :



పిల్లవానిని పరీక్షచేసి అవిత ఇలా అంది "రాజాకి ఒంట్లో ఏమీలేదు. త్వరగా ఎదుగుతున్న పిల్లవాడు కనుక వానికి ఎంతో పోషణ కావాలి. ఎరిగే పిల్లలకు తగినంత పోషణ అందనప్పుడే వాళ్ళు చికాకుగా ఉంటారు. రాజాకి రోజూ హార్లిక్స్ యివ్వండి. వాడు మళ్ళీ ఉషారుగా ఆడుతూ పాడుతూ ఉంటాడు."

రాజాకి ప్రతి రోజూ హార్లిక్స్ యివ్వడం ప్రారంభించేము.

కొన్ని వారాల్లోనే వాడు హుషారుగా తయారయేడు. సెంకితనము అన్న మాటే లేకుండా సాయిగా, చురుకుగా కనపడ్డాడు. వాడికి పిన్ని, హార్లిక్స్‌ను చేసిన పేరు మేము మన్నలో మరచిపోము!

హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad: 42703